నవతెలంగాణ

1

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

బుధవారం జులై 31, 2024 www.navatelangana.com



క్షేమంగా ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ- వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఆటోల్లో ప్రయాణించే ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చాల్సిన బాధ్యత ఆటో డ్రైవర్లపై వుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ ములుగు రోడ్డు వెంకటేశ్వర గార్డెన్స్‌లో వరంగల్ ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో ట్రైసిటీ ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సు మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్‌ఝా ముఖ్య అతిధిగా హాజరు కాగా ముందుగా ట్రాఫిక్ పోలీసు అధికారులు, ఆర్‌టీఓ అధికారులు ఆటో డ్రైవర్లు రోడ్లపై ఏవిధంగా డ్రైవింగ్ చేయాలి. ఎలాంటి నిబంధనలను పాటించాల్సి వుంటుదనే పలు సూచనలు చేశారు. అలాగే ఈ సదస్సులో ఆటో డ్రైవర్లు ఎదుర్కోంటున్న సమస్యలను కూడా పలువురు ఆటో డ్రైవర్లు పోలీస్ కమిషనర్ దష్టికి తీసుకవచ్చారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఖాకీ యూనిఫారం ధరించే పోలీస్, ఆటోడ్రైవర్లు ఇరువురు ప్రజలకు సేవలందించేవారమని, ప్రధానంగా నగరంలో ఎంతో మంది డ్రైవర్లు లైసెన్స్ లేకుండా ఆటోలు నడుపుతున్నారన్నారు. వీరికి ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే భీమా నుండి ఎలాంటి లబ్ది రాదని తెలిపారు. కావున లైసెన్స్ లేని డ్రైవర్లకు ట్రాఫిక్, ఆర్‌టీఓ అధికారుల సమన్వయంతో లైసెన్స్‌లు అందించేందుకు పూర్తిగా కృషి చేస్తామని తెలిపారు. నగరంలో తిరిగే ఆటోలకు సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత ట్రాఫిక్ స్టేషన్లలో వుండే విధంగా ఆటో డ్రైవర్ల యూనియన్ జాగ్రత్త పడాలన్నారు. ఆటో డ్రైవర్ల క్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. (ఈసందర్భంగా తమ ఆటోలో ప్రయాణికులు మరిచిపోయిన ఖరీదైన వస్తువులని తిరిగి ప్రయాణికులకు అందజేసిన ఆటో డ్రైవర్లను పోలీస్ కమిషనర్ అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ జాగతి కళాబందం సభ్యుల బందగానం ఆటో డ్రైవర్లను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ సత్యనారయణ, వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు రామకష్ణ, నాగబాబు, ఆర్‌టీఓ అధికారులు రమేష్ రాథోడ్, జైపాల్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్సైలు విజయ్, రామారావు, ఉమాకాంత్‌తో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు గుణపాఠం చెప్పినా మోడీ వైఖరి మారలేదు

తెలంగాణకు బడ్జెట్‌లో అన్యాయంపై బీజేపీ ఎంపీలు పోరాడాలి

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

దేశంలో మెజారిటీ ప్రజలు పార్లమెంటు ఎన్నికలలో గుణపాఠం చెప్పినా మోడీ వైఖరిలో మార్పు రాలేదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్ హంటర్ రోడ్‌లోని పీఆర్ఆర్ హాల్‌లో సీపీఐ ఖిలా వరంగల్ మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఓర్సు రాజు అధ్యక్షతన జరిగిన శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమంలో చాడ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ తిరిగి పాత పద్ధతులనే అవలంభిస్తూ నిరంకుశ, నియంతృత్వ విధానాలనే అనుసరిస్తున్నాడని విమర్శించారు. ఇండియా కూటమిలో ఉన్న రాష్ట్రాలకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా వివక్షకు పాల్పడడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణాకు మొండి చేయి చూపి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరోసారి తెలంగాణ పట్ల తన వివక్షతను, విద్వేషాన్ని ప్రదర్శించారని ఆరోపించారు. మొదటి నుండి తెలంగాణ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సవతి తల్లి ప్రేమే చూపిస్తున్నారని అన్నారు. . కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి చూపినందుకు, విభజన హామీల సందర్భంగా ఇచ్చిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో ట్రైబల్ వేల్ఫేర్ యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు పరిశ్రమలకు అధిక నిధులు రాబట్టడంలో విఫలమైనందుకు కేంద్ర మంత్రులతో పాటు బీజేపీ ఎంపీలు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం మేడిగడ్డ నుండి మొదలుకొని ధరణి పోర్టల్, విద్యుత్ ప్లాంట్లతో పాటు ఇటీవల మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ రూ.1400 కోట్ల జీఎస్టీ కుంబకోణం వరకు బాధ్యులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నా ఆయనను ప్రభుత్వ సలహాదారుగా నియమించుకున్న కేసీఆర్ స్పందించడం లేదన్నారు.

ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్‌కే.బాష్‌మియా, పనస ప్రసాద్, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంజాల రమేష్, మండల కార్యదర్శి దండు లక్ష్మణ్, సహాయ కార్యదర్శి ఓర్సు రాజు, నాయకులు బుస్సా రవీందర్, గన్నారపు రమేష్, తోట చంద్రకళ, వీరగోని శంకరయ్య, సంగి ఎలేందర్, దామెర క్రిష్ణ, తాళ్లపల్లి జాన్ పాల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదెళ్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ షాపుల్లో తనిఖీలు.. నోటీసులు జారీ..

నవతెలంగాణ -నర్సంపేట



మెడికల్ షాపులను డ్రగ్ ఇన్స్‌పెక్టర్ల బృందం తనిఖీలు చేపట్టారు. మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ సంచాలకులు అయిన రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు పట్టణంలోని 8 మెడికల్ షాపులను వరంగల్ డ్రగ్స్ ఇన్స్‌స్పెక్టర్ అరవింద్ కుమార్ , హనుమకొండ డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ కిరణ్ కుమార్, భూపాలపల్లి జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ పావనిలు ప్రయివేటు ఆసుపత్రిల అటాచ్డ్ మెడికల్ షాపులను మెడికల్ షాపుల్లో తనిఖీలు చేశారు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ ఆక్ట్ 1940 ఆక్ట్ ప్రకారం పలు మెడికల్ షాపుల్లో గుర్తించబడిన ఉల్లంఘనలు తనిఖీ రిపోర్ట్ లో రికార్డు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన మెడికల్ షాపుల యజమానులకు షోకాజ్ జారీ చేశారు. నిబంధనల ఉల్లంఘనలపై సంతృప్తి కరంగా ఇవ్వకపోతే తదుపరి చర్య తీసుకుంటామని డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ అరవింద్ కుమార్ తెలిపారు.

నెక్కొండ రైల్వేస్టేషన్‌లో ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ ఆల్టింగ్‌ను కొనసాగించాలి

స్టేషన్‌మాస్టర్, బుకింగ్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేత

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ రైల్వే స్టేషన్‌లో నిలుస్తున్న ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ ఆల్టింగ్‌ను పూర్తిస్థాయిలో కొనసాగించాలని నెక్కొండ రైల్వే ఫోరం సభ్యులు, ప్రజలు, ప్రయాణికులు కోరారు. నెక్కొండలో ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్ రైలును ఈఏడాది జనవరి మాసం నుంచి నిలుస్తున్న ఆల్టింగ్‌ను మంగళవారం ఎత్తివేయడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. నెక్కొండలో జనవరి నుంచి మొదలైన ఇంటర్సిటీ ఆల్టింగ్‌తో ప్రయాణికులు వందలాదిమంది టికెట్లు కొనుగోలు చేసి రాకపోకలను సాగించారన్నారు. రైల్వే ఫోరం అధ్వర్యంలో సైతం మా రైలు ఆల్టింగ్ కోసం నిత్యం ఉదయం, సాయంత్రం పర్యవేక్షిస్తూ టికెట్లు కొనుగోలు చేస్తూ ప్రయాణికులను చైతన్యపరిచారు. ఈక్రమంలో మంగళవారం రైలు నెక్కొండ స్టేషన్‌లో ఆగకపోవడంతో రైల్వే ఫోరం సభ్యులతోపాటు ప్రయాణికులు ఒకింత నిరాశ, అసంతృప్తి వ్యక్తం చేశారు. నెక్కొండ నుండి నెక్కొండతో పాటు పరిసర మండలాలకు చెందిన ప్రయాణికులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నందున నెక్కొండలో ఇంటర్సిటీ తో పాటు శాతవాహన, శిరిడి, చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆల్టింగ్ ఇప్పించాలని స్టేషన్ మాస్టర్ బుకింగ్ కార్యాలయాల్లో వినతి పత్రం సమర్పించారు.

ప్రతిపక్షాల నోరు మూయించిన మంత్రి సీతక్క..

పోడు భూముల చట్టం తీసుకొచ్చి పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది

అధికారం పోయినా బీఆర్ఎస్ నాయకులకు అహం తగ్గలేదు

నవతెలంగాణ- ములుగు



తాను మంత్రినైనా, ఎమ్మెల్యే నైనా మా నాన్న నేటికీ అడవికి వెళ్తారని మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం సీతక్క అసెంబ్లీ లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టం ప్రకారం తన తండ్రికి పోడు భూముల పట్టా హక్కు వచ్చిందన్నారు. తమకు ఏదీ దానంగా రాలేదని తెలిపారు. రెక్కలు ముక్కలు చేసుకుని అడవిని పట్టుకొని తన తల్లిదండ్రులు వ్యవసాయం చేసి బతుకుతారని సీతక్క చెప్పారు. దానిని ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏదో రకంగా లబ్ధి పొందాలని చూడడం దురదృష్టకరమన్నారు.

ఉమ్మడి వరంగల్‌లో.. రూ.1,526.68 కోట్ల రుణమాఫీ..



2.09 లక్షల మంది రైతులకు లబ్ది
గ్రీవెన్స్ సెల్స్ ఏర్పాటు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొదటి, రెండో విడతల్లో రుణమాఫీ పథకంలో భాగంగా 2 లక్షల 9 వేల 205 మంది రైతులకు రూ.1,526.71 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం రూ.1లక్ష రుణమాఫీకి సంబంధించిన నిధులను బ్యాంకులకు జమ చేయడంతో రైతులు పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్న విషయం విదితమే. తొలి విడతలో ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా 1 లక్షా 46 వేల 119 మంది రైతులకు రూ.816.78 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. 2022 మే 6వ తేదీన వరంగల్ నగరంలో రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగసభలో వరంగల్ రైతు డిక్లరేషన్‌ను ప్రకటించారు. ఈ డిక్లరేషన్‌లో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షలలపు రుణాలను మాఫీ చేయడం ప్రారంభించింది. ఈనెల 18న తొలి విడతలో రూ.816.78 కోట్లను మాఫీ చేయడం జరిగింది. మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో రూ.1 లక్ష నుండి రూ.1.50 లక్షలలోపు వున్న రుణాలను మాఫీ చేసింది. రెండో విడతలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 73 వేల 732 మంది రైతులకు రూ.807 కోట్ల రుణాలను మాఫీ చేశారు. తొలి విడతలో ఉమ్మడి వరంగల్‌లో 1 లక్షా 46 వేల 119 మంది రైతులకు రూ.816.78 కోట్ల రుణాలను మాఫీ చేసిన విషయం విదితమే. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల్లో రెండో విడత రుణమాఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాంకేతిక కారణాలతో ఎవరికైనా రుణమాఫీ కాని పక్షంలో వెంటనే ప్రతి బ్యాంకు ముందు ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేయాలని అధికారులు కోరారు. ప్రతి బ్యాంకు ముందు గ్రీవెన్స్ సెల్ ఫోన్ నెంబర్లను ప్రదర్శించాలని స్పష్టం చేశారు.

వరంగల్ :

వరంగల్ జిల్లాలో రెండు విడతల్లో 36 వేల 561 మంది రైతులకు రూ.255.58 కోట్ల రుణాలను మాఫీ చేశారు. జిల్లాలో రెండో విడతలో 14,510 మంది రైతులకు రూ.142.58 కోట్లు మాఫీ అయ్యాయి. తొలి విడతలో 22,051 మంది రైతులకు రూ.113 కోట్ల మేరకు రుణాలను మాఫీ చేశారు.

హన్మకొండ :

హన్మకొండ జిల్లాలో రెండు విడతల్లో 40 వేల 91 మంది రైతులకు రూ.255.58 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. హన్మకొండ జిల్లాలో రెండో విడతలో రూ.1 లక్ష నుండి రూ.1.50 లోపు రుణాలు కలిగిన 14,700 మంది రైతులకు రూ.143.83 కోట్ల రుణాలను రుణమాఫీ పథకం కింద మాఫీ అయ్యాయి.

జనగామ :

జనగామ జిల్లాలో రెండు విడతల్లో 43 వేల 793 మంది రైతులకు రూ.329.35 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. జిల్లాలో తొలి విడతలో 26 వేల 374 మంది రైతులకు రూ.149.35 కోట్లను మాఫీ చేసింది. రెండో విడతలో 17 వేల 419 మంది రైతులకుగాను రూ.180 కోట్ల రుణాలను మాఫీ చేశారు.

మహబూబాబాద్ :

మహబూబాబాద్ జిల్లాలో రెండు విడతల్లో 43 వేల 860 మంది రైతులకు రూ.338.04 కోట్లను మాఫీ చేయడం జరిగింది. జిల్లాలో రెండో విడతలో 16,611 మంది రైతులకు రూ.142.58 కోట్లు మాఫీ అయ్యాయి. మొదటి విడతలో 27,249 మంది రైతులకు రూ.159.65 కోట్ల మేరకు రుణాలను మాఫీ చేశారు.

భూపాలపల్లి :

భూపాలపల్లి జిల్లాలో రెండు విడతల్లో 25 వేల 256 మంది రైతులకు రూ.180.95 కోట్ల రుణాలను మాఫీ చేశారు. తొలి విడతలో భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన 16,502 మందికిగాను రూ.85 కోట్లు మాఫీ చేశారు. రెండో విడతలో 8,754 మంది రైతులకు రూ.95.95 కోట్లను మాఫీ చేశారు.

ములుగు :

ములుగు జిల్లాలో రెండు విడతల్లో 19 వేల 644 మంది రైతులకు రూ.136.97 కోట్ల రుణాలను మాఫీ చేశారు. జిల్లాలో రెండో విడతలో 6,738 మంది రైతులకు రూ.67 కోట్లు మాఫీ కాగా, తొలి విడతలో 12,906 మంది రైతులకు రూ.69.97 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశారు.

ప్రజా ఉద్యమాల ద్వారానే పార్టీ అభివృద్ధి..

రాజ్యాంగ సంస్థలపై దాడితో మూడవసారి అధికారం
దేశంలో బీజేపీ పతనం ప్రారంభం
సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు జి నాగయ్య

నవతెలంగాణ-కాశిబుగ్గ



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమించడం ద్వారానే పార్టీ అభివృద్ధి చెందుతుందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. నగరంలోని ఉర్సుగుట్ట వద్ద గల సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యాలయం రామ సురేందర్ భవన్ లో మంగళవారం సింగారపు బాబు అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి నాగయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ సంస్థలపై దాడి చేసి కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ పేద ప్రజల సంపదను దోచి కార్పొరేట్ శక్తులకు మేలు చేస్తుందన్నారు. ప్రజలకు ఉచితంగా అందించవలసిన విద్య వైద్యాన్ని కమిషన్లకు కక్కుర్తి పడి కార్పొరేట్ బడా బాబులకు కట్టబెడుతుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కుదించి వారికి అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, రైల్వే, విమానాశ్రయం, ఓడరేవులు, తదితర రంగాలను ప్రైవేటు పరం చేస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం దేశంలో బీజేపీ పార్టీ పతనానికి నాంది అన్నారు. దేశంలో ముస్లింలపై, దళితులపై, మహిళలపై, చర్చిలపై దాడులు చేస్తూ కుల మతాల పేరుతో రాజకీయం చేస్తుందన్నారు. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్య, వైద్య, వ్యవసాయ, ఉపాధి హామీ, సంక్షేమ పథకాలకు నిధులు తగ్గించి కార్పొరేట్ వ్యవస్థకు లాభం చేకూర్చేలా ఉందన్నారు. రాబోయే కాలంలో బీజేపీ ప్రభుత్వం ద్వారా ప్రజల మీద అనేక భారాలు పడబోతున్నాయని ఈ దుర్మార్గపు పాలను వ్యతిరేకించడానికి ప్రజలు, మేధావులు కంకణ బద్దులై ప్రజా ఉద్యమాలను విస్తతంగా నిర్మించి ముందుకు పోవాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మయ్య, నలిగంటి రత్నమాల, ముక్కెర రామస్వామి, కోరబోయిన కుమారస్వామి జిల్లా నాయకులు మాలోతు సాగర్, ఆరూరి కుమార్, ఎండీ. బషీర్, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు దళ సభ్యులను కోర్టులో హాజరు పరచాలి

జేఎండబ్ల్యూపీ డివిజన్ కార్యదర్శి వెంకటేష్ పేరుతో లేఖ విడుదల

నవతెలంగాణ-వెంకటాపురం

నిరాయుధులైన ముగ్గురు దళ సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని వారిని 24 గంటల్లో కోర్టులో హాజరు పరచాలని మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) జేఎండబ్ల్యూపీ డివిజన్ కార్యదర్శి వెంకటేష్ పేరుతో లేఖ విడుదల చేశారు. జేఎండబ్ల్యూపీ డివిజన్ లోని ఏటూరునాగారం-మహాదేవ్‌పూర్ దళంలో నిరాయుధులైన జైసింగ్, రమేష్ లను సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో సుక్కి ని పోలీసులు పట్టుకొని చిత్రహింసలకు గురి చేసి ఎన్‌కౌంటర్ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. 24 గంటల్లో పోలీసుల అదుపులో ఉన్న వారిని కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేశారు. వారికి ఎటువంటి హాని జరిగినా స్థానిక కాంగ్రెస్ నాయకులు బాధ్యత వహించాలని లేఖలో హెచ్చరించారు. ఈఅరెస్ట్ ను ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు వ్యతిరేకించాలని కోరారు.

గొర్రెల పథకం కోసం చెల్లించిన డీడీల సొమ్మును తిరిగి చెల్లించాలి


సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏషబోయిన సాంబయ్య యాదవ్

నవతెలంగాణ-ములుగు



గొర్రెల పథకం కోసం చెల్లించిన డీడీల సొమ్మును తిరిగి చెల్లించాలని మంగ ళవారం జిల్లా కలెక్టర్ ను సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏషబో యిన సాంబయ్య యాదవ్ కోరారు. ములుగు జిల్లా వెంకటాపూర్ (నూగూర్)మండలంలోని ఉప్పేడు గొల్లగూడెం లోని గొర్రెల పెంపకం దారులు 14 నెలల క్రింద గ్రామంలో 60 కుటుంబాలు గొర్రెల పంపిణీ పథకం కోసం డీడీలు చెల్లించారన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకం నిలిపివేయడం వలన గొర్రెల కాపరులు గొర్రెల పంపిణీ చేయక డీడీల కోసం చెల్లించిన డబ్బులు తిరిగి రాక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ములుగు జిల్లా కలెక్టర్‌ని కలిసి తమ బాధలు మొర పెట్టుకుందామని లబ్దిదారులు కలెక్టర్ కార్యాలయానికి వస్తే సమయాన్ని కేటాయించక పోవడంతో నిరాశతో వెను దిరిగిపోతున్నామన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి త్వరగా డీడీల డబ్బులు ఇప్పించి నిరుపేద గొల్ల కురుమలను ఆదుకోవాలని వేడుకుంటున్నమన్నారు. గ్రామస్తులందరికి ప్రభుత్వానికి చెల్లించిన డబ్బులు ఇప్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో యాదండ్ల, రాజు యాదవ్ తదితరులు కోరుచున్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు 15 రోజుల్లో పరిష్కారం..



నగర కమిషనర్ అశ్విని తాణాజి వాకడే
సీఐటీయూ ఆధ్వర్యంలో 14 డిమాండ్లతో వినతిపత్రం అందజేత..

నవతెలంగాణ-వరంగల్

మున్సిపల్ కార్మికుల సమస్యలను 15 రోజుల్లో పరిష్కారం చేస్తామని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే అన్నారు. కార్పొరేషన్ పరిధిలో ఉన్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని హన్మకొండ జిల్లా సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ హెడ్ ఆఫీస్ ముందు రెండు గంటలకు పైగా ధర్నా నిర్వహించిన అనంతరం నగర కమిషనర్‌కి 14 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ 14 డిమాండ్లను యూనియన్ జిల్లా కార్యదర్శి టి.ఉప్పలయ్య నగర కమిషనర్, అదనపు కమిషనర్ కష్ణారెడ్డి, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్ సమక్షంలో ఒక్కొక్క డిమాండ్ గురించి వివరించగా, కమిషనర్ 14 డిమాండ్లలో ఏఏ సమస్యని ఎప్పటి వరకు పరిష్కారం చేస్తామని, యూనియన్ నాయకుల కు ఒక్కొక్క డిమాండ్ కు సమాధానం చెబుతూ, పరిష్కరించడానికి హామీ ఇచ్చారు. ముఖ్యంగా మొదటి డిమాండ్ రెయిన్ కోట్స్, పిపి కిట్స్, ఆ ప్రాన్స్ 15 రోజులలో కార్మి కులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. రెండవ డిమాండ్ స్వచ్ఛ ఆటోలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, స్లీపింగ్ మిషన్లు వారం రోజుల లోపే మొత్తం రిపేర్ చేస్తామని హామీ ఇచ్చారు. మూడవ డిమాండ్ పారిశుధ్య కార్మికులను ఇతర పనులకు డ్రైవర్స్ గా, ట్రేడ్ లైసెన్స్ ఫీజు వసూళ్లకు, అధికారులు, ప్రజా ప్రతినిధుల ఇళ్లల్లో పనిచేసే కార్మికుల స్థానంలో ప్రత్యామ్నాయ కార్మికులను ఏర్పాటు చేస్తామని చెప్పారు.5 వ డిమాండ్ జెన్యూన్ గా అనారోగ్యం పాలై, డాక్టర్ల సూచన ప్రకారం పనిచేయలేని కార్మికుల స్థానంలో బదిలీ(కూలీ) కార్మికులుగా అనుమతిస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం, కరీంనగర్ కార్పొరేషన్లలో జవాన్లకు ఇచ్చే రూ.22,500 లు పరిశీలించి ఇస్తామని చెప్పారు. 452 మంది కార్మికులకు జీవో అమలు చేస్తామని చెప్పారు. మలేరియా కార్మికులు సీజనల్ వర్కర్ల పేరుతో తక్కువ వేతనం ఇస్తు న్న కార్మికులను ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా గుర్తించి, వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్, ఐడి కార్డులు పరిశీ లించి ఇస్తామని చెప్పారు. యాక్సిడెంట్లలో చనిపోయిన కార్మిక కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థికసాయం, ఉద్యోగం కౌన్సిల్ సమావేశంలో నిర్ణ యించి ఇస్తామని చెప్పారు. ఆదివారం, గురువారం సెలవు రోజులలో పనులు చేయించరాదని చెప్పగా అమలు చేస్తామని చెప్పారు. హార్టికల్చర్ కార్మికు లకు, అందరికీ బ్యాంకు ద్వారా జీతాలు ఇచ్చే విషయం పరిశీలిస్తామన్నారు. సుమారు అర్థగంటకు పైగా జరిగిన చర్చలలో నగర కమి షనర్ అన్ని డిమాండ్స్ పట్ల స్పందించినందుకు సీఐటీయూ తరుపున దన్యవాదాలు తెలుపుతూ, వాటిని ఆచరణలో పెట్టాలని యూనియన్ నాయకులు కోరారు. ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బరుపట్ల మహేష్, టి ఉప్పలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు యాస బాబు, ఎం నవనీత, వరంగల్ జిల్లా కార్య దర్శి జన్ను ప్రకాష్, యూనియన్ నాయకులు సంజీవ్, జిల్లా కమిటీ సభ్యులు సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీని లైవ్‌లో వీక్షించిన రైతులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రెండవ విడత రుణమాఫీని రైతులు లైవ్ లో వీక్షించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రెండవ విడత రుణమాఫీలో భాగంగా లక్షన్నర లోపు వ్యవసాయ రుణాలు మాఫీ కావడం జరిగిందన్నారు. రైతులు లక్షన్నర లోపు వ్యవసాయ రుణాలు కలిగిన వారు బ్యాంకులను సంప్రదించి వెంటనే నూతన రుణాలను పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న ఆధార్ కార్డుతో రైతు వేదిక వద్దకు వచ్చి వ్యవసాయ అధికారులకు చూపించి సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. లక్ష 50 వేల పైబడి రుణం ఉన్నవారు మరో విడత రుణమాఫీ ప్రకటించే వరకు ఆగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు భూపాల్ రెడ్డి, దాదా సింగ్, మహి పవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు రుణమాఫీ ఫలాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు

రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్.

నవతెలంగాణ-ములుగు



లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి , రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అన్నారు.మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రివర్యులు, శాసనసభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి రూ.6 వేల 190 కోట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు. రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ విడుదల లో కలిపి మన జిల్లాలో మొత్తం 19 వేల 644 మంది రైతులకు 137 కోట్ల రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 12 వేల 906 రైతులలో దాదాపు 99 శాతం మేర రుణాలు ఖాతాల్లో జామచేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రూ.11 కోట్లను రెన్యూవల్ చేసి రైతుల ఖాతాలలో నిధులు జమ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ పేర్కొన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద మన జిల్లాలో ఉన్న 6738 రైతులకు 67 కోట్లపైగా నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, రైతుల రుణాలు రెన్యూవల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 9 మండలాల రైతుల సౌకర్యార్థం రుణమాఫీ పై ఫిర్యాదుల పరిష్కారానికి మండలల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని మండలా ల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ ను సంప్రదించి సమస్యలు నివత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.అనంతరం రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్, డీసీవో సర్దార్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, పీఎస్ సీఎస్ సొసైటీ చైర్మెన్లు, సీఈఓ లు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు రాజేందర్ గౌడ్, రైతులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల అరెస్ట్‌తో ఉద్యమాన్ని ఆపలేరు

నవతెలంగాణ-నల్లబెల్లి

సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ చేయాలని చేలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వ హించగా ముందస్తుగా సమగ్ర శిక్ష ఉద్యోగులను అరెస్టు చేయడంతో ఉద్యమాన్ని ఆపలేరని జిల్లా గౌరవ అధ్యక్షుడు, మెసేంజర్ జిల్లా అధ్యక్షుడు సుద్దాల ఆనందం అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు రెగ్యులరేషన్ చేస్తామని ఇచ్చిన మాటను నిలబె ట్టుకోవాలన్నారు. మంగ ళవారం తెల్లవారుజామున నల్లబెల్లి పోలీస్ సిబ్బంది ముందస్తు అరెస్టు చేయడం సరికాదన్నారు. తెలం గాణ ప్రభుత్వం అరెస్టులతో ఉద్య మాన్ని ఆపలేదని నినాదాలు చేశారు.

ఉద్యమకారులకు గౌరవ వేతనం చెల్లించాలి

నవతెలంగాణ-శాయంపేట



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు ప్రతినెల 25వేల గౌరవ వేతనం, 250 చదరపు గజాల నివేశన స్థలం కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు పొడిశెట్టి గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ సుభాషిణికి అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో 2001 నుండి 2014 వరకు అనేక పోరాటాలుచేసి, కేసులపాలై ఆర్థికంగా, ఆరోగ్యపరంగా దెబ్బతిని నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతినెల రూ.25వేల గౌరవ వేతనం, 250 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయించాలని, అసెంబ్లీలో చర్చ లేవనెత్తి, బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కొమ్ముల శివ, గిద్దెమారి సురేష్, దుంపల మహేందర్ రెడ్డి, ఎండి రఫీ, రాజ్ మహమ్మద్, మాధర్, నమిత బాజీ అశోక్, కానుగుల నాగరాజు, దేవరాజ్ పాల్గొన్నారు.

మైనర్ల డ్రైవింగ్‌పై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-ఐనవోలు

నిబంధనలకు విరుద్ధంగా మైనర్‌లు ద్విచక్ర వాహనాలు నడపకుండా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని ఎస్ఐ శ్రీనివాస్‌కు సామాజిక కార్యకర్త సోమవారం రాజారపు రాజ్‌కుమార్ వినతిపత్రం అందించారు. మైనర్ల డ్రైవింగ్ రోజురోజుకీ పెరిగిపోతున్న ప్రమాదాలతో మోటార్ వాహనల చట్టం ప్రకారం లైసెన్స్ లేనందుకు జరిమానాలు విధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయపురం రవికుమార్, ఎండీ.సైలన్ బాబాలు పాల్గొన్నారు.

భావితరాలకు భవిష్యత్తుపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-నయీంనగర్

హనుమకొండ సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని నక్కలగుట్ట శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సొసైటీలో జరిగే సైబర్‌క్రైమ్, గుడ్ టచ్, బాడ్ టచ్ ఆపదలో డయల్ 100, మైనర్ డ్రైవింగ్, తదితర సోషల్ మీడియా విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సుబేదారి ఎస్ఐ గాలీబ్, పోలీసుకానిస్టేబుల్ అశోక్, పోలీస్‌స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డివైడర్ల మధ్య చెట్లకొమ్మల తొలగింపు

'నవతెలంగాణ'కు స్పందన

నవతెలంగాణ-ఆత్మకూరు

'డివైడర్ మధ్య చెట్లతో వాహనదారుల ఇబ్బందులు' అనే శీర్షికతో 'నవతెలంగాణ'లో ప్రచురితమైన వార్తకు స్పందన లభించింది. ఈ వార్తపై ఆత్మకూర్ మేజర్ గ్రామపంచాయతీ అధికారులు స్పందించి డివైడర్ల మధ్య ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను బుధవారం తొలగించారు. దీంతో జాతీయ రహదారిపై ఉన్న యూటర్న్ వద్ద రాకపోకల వాహనదారులకు ఇబ్బంది కలగడం లేదు. దీంతో మండల ప్రజలు 'నవతెలంగాణ' దినపత్రికకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



నవతెలంగాణ-ఐనవోలు

రాష్ట్రంలో రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ నిలిచి రుణమాఫీ చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మెట మహేష్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రూ.1.50 లక్షలు రైతు రుణమాఫీ కార్యక్రమంను స్థానిక మండల రైతు వేదికలో మండలంలోని రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వీక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సంవత్సరంలోపే రెండు లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు.

742 మంది రైతులకు రెండవ దఫా రుణమాఫీ

నవతెలంగాణ-దామెర

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని రైతుల రుణాలు మాఫీ చేస్తున్న నేపథ్యంలో మండలంలోని 742 మంది రైతుల రెండవ దఫా 1,50,000 లోపు రుణాలు మాఫీఅయినట్లు ఏవో డి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంలో దామెర రైతువేదిక దగ్గర రుణాలు మాఫీ అయిన రైతులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆనందంతో రైతులు స్వీట్లు పంచుకొని జేజేలు పలికారు.

ఆత్మకూరు : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణ మాఫీలో భాగంగా రెండో విడత రుణమాఫీ బుధవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఆత్మకూరు మండలంలోని ఆయా గ్రామాలలో 971 మందికి రెండో విడతలో రూ.1.50 లక్షల లోపు ఉన్న రైతులకు రుణ విముక్తి జరిగినట్లు మండల వ్యవసాయ అధికారి యాదగిరి పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల వారిగా వివరాలు ఆత్మకూర్ 106 , బ్రాహ్మణపల్లి 31 కామారం 51 కొత్తగట్టు 51 మల్కపేట 56 అగ్రంపహడ్ 37, చౌళ్ళపల్లి, 74 పెద్దాపూర్ 261 నీరు కుళ్ళ136, హౌజుబుజుర్గు 34, కటాక్షపూర్ 24 పెంచికల పెట 57 రెండో విడతలో లక్షన్నర రూపు ఉన్నవారికి రుణ విముక్తి జరిగిందని మండల వ్యవసాయ అధికారి వెల్లడించారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల ముందస్తు అరెస్ట్ అన్యాయం

నవతెలంగాణ-వేలేరు



విద్యాశాఖలోని సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగుల రాష్ట్రకమిటీ మంగళవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో సమగ్రశిక్షకాంట్రాక్ట్ ఉద్యోగుల హన్మకొండ జిల్లా నాయకులు మొగిలిచెర్ల శ్రీనివాస్‌ను వేలేరు పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాయకులను, ఉద్యోగులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లకు తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు. సిఎం రేవంత్ రెడ్డి తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.



దేవరుప్పుల : సమగ్ర శిక్ష తెలంగాణ ఉద్యోగులు చేపట్టిన నేటి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న మండల ఎంఆర్సి సిబ్బందిని స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టుచేసి పోలీస్ స్టేషన్ తరలించడం అప్రజాస్వామికం అని అ సంఘం రాష్ట్ర నాయకుడు గోలి రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు మారుతున్న విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల బతుకులు మాత్రం మారడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ విద్యా శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల బతుకులు మాత్రం మార్చడం లేదని, చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత 15 సంవత్సరాలుగా విద్యాశాఖలో వెట్టిచాగులు చేస్తున్న ఉద్యోగుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న సెలవులను కాంట్రాక్టు ఉద్యోగులకు సైతం వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని అన్నారు.

కనీస వేతన స్కేలును అమలు చేసి ఉద్యోగులను ఆదుకోవాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో కంప్యూటర్ ఆపరేటర్ మార్గం నర్సింహులు, సిఆర్పి బుర్ర యాకస్వామి, మెసెంజర్ మరిపెల్లి యాకయ్య ఉన్నారు.

వన మహోత్సవంలో మొక్కలు ఇలా ..!

గుంతలు తీయకుండానే రోడ్డు పక్కన మొక్కలు

నవతెలంగాణ-శాయంపేట



మానవాళికి ప్రాణావాయువును ప్రసాదిస్తున్న చెట్లను రోజురోజుకు పెరుగుతున్న పారిశ్రామికీకరణ నరికి వేస్తున్నారు. దీంతో అటవీశాతం తగ్గి పర్యావరణానికి కూడా నష్టం వాటిళ్తోంది. ఫలితంగా జీవజంతుజాలంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. చెట్ల పెంపకంతో వాతావరణంలో ఆక్సీజన్ స్థాయి పెంచడం కోసం, పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 20 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగాపెట్టుకుంది. కానీ గ్రామాల్లో ప్రభుత్వ ఆచరణ కార్యాచరణ దాల్చడం లేదు. మండలంలోని జోగంపల్లి మిషన్‌భగీరథ పంప్‌హౌస్ సమీపంలో వన మహోత్సవంలో నాటాల్సిన మొక్కలను చెట్ల కింద నిర్లక్ష్యంగా వదిలి వేయడంతో మంగళవారం నవతెలంగాణ క్లిక్ మనిపించింది. ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుకారుస్తున్న అధికారులపై జిల్లా అధికారులు చర్యలుతీసుకొని, మొక్కలునాటించి వనమహోత్సవాన్ని దిగ్విజయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇచ్చినమాట నిలబెట్టుకున్నాం : మంత్రి తుమ్మల



నవతెలంగాణ-సుబేదారి

రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు రూ.1.50 లక్షల రుణమాఫీని అమలు చేసి మాట నిలబెట్టుకున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. రాష్ట్రంలో రూ.1లక్ష నుండి రూ. 1.50లక్షల వరకు రుణమాఫీ రెండవ విడుత కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి శాసన సభ్యులందరి తో కలిసి అసెంబ్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత దేశ రాజకీయ చరిత్రలో ఇది ఒక చారిత్రక ఘట్టం అని ఇప్పటికే రూ.1లక్ష రుణం ఉన్న వారికి మాఫీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రైతాంగానికి పంటబీమా, రైతు భరోసా సరైనపద్ధతిలో అందేలా రూపకల్పన త యారు చేస్తున్నామన్నారు. రానున్నరోజుల్లో రైతేరాజు అనేలా తెలంగాణ రైతాంగం గర్వంగా చె ప్పుకుంటారన్నారు. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి గ్యారెంటీలను నెరవేర్చ డమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో, ప్రజా పాలనలో మాకు ప్రతి రోజుసవాల్ అని అన్నారు. ప్రతీసవాల్‌ని ఎదుర్కొనే ప్రజా ప్రభుత్వాన్ని సరైన పద్ధతిలో నడిపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ, రాహుల్‌గాంధీకి ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేస్తా మని ఎన్నికల సమయంలో చెప్పిన మాటలు నిజం చేయడం వాటిని నిలబెట్టుకోడవం జరుగుతుందన్నారు. రైతులు తమ ఇండ్లల్లో రుణ మాఫీ పండుగ సంబరాలు జరుపుకోవడం మాకు ఎంతో గర్వకారణం అని అన్నారు. రైతు తమపంటలకై తెచ్చుకున్న పంట రుణాన్ని సకాలం సరైన పంటలు పండక అదే రైతు ఆత్మహత్యకి పాల్పడుతున్నసందర్భాలలో వచ్చిన ఆలోచనే ఈ 'రైతు రుణమాఫీ'. ఆనాడు వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో రైతులకు ఇచ్చిన మాట మేం మర్వ లేదని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మొదటి విడతలో 25 వేల మంది రైతుల కు రూ.142కోట్ల మొత్తం రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. అలాగే ప్రస్తుతం 14,700 మంది రైతులకు రూ.143.83కోట్లు రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. కొన్ని సాంకేతిక కారణాల వలన 300 మంది రైతులకు రుణ మాఫీ జరగలేదని వీరికి కూడా త్వరలోనే రుణమాఫీ జరిగేటట్లు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు . బ్యాంకర్లు , వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రుణమాఫీ మొత్తాన్ని తమ తమ ఖాతాలో జమయ్యేలా చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. 3వ విడత రానున్న 10-15 రోజులల్లో రుణ మాఫీ కార్యక్రమం జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మండల కేంద్రం లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్లు, ప్రతి బ్యాంక్ ముందు గ్రీవెన్స్ సెల్ ఫోన్ నెంబర్లను ప్రదర్శిస్తున్నాయని రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎల్లప్పుడూ రుణ మాఫీ కి సంబంధించిన అన్ని పనులు సకాలంలో చేస్తున్న అధికారులను అభినందిస్తూ, ఎక్కడ ఎలాంటి సాంకేతిక సమస్యలు తెలత్తకుండ ఎప్పటికప్పుడు సరైన సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. అక్కడికి వచ్చిన రైతురుణ మాఫీ లబ్ధి దారులతో కలెక్టర్ మాట్లాడుతూవారి ఊరు పేరు , వారికి అయిన రుణ మాఫీ మొత్తం, ఈ సారి వేసిన పంటల వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం 5 మంది రైతులకు రుణ మాఫీ చెక్కుల పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మెన్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ కొన్ని సాంకేతిక కారణాల వల్ల రైతులకు రుణ మాఫీ జరగకపోతే మానవతా దక్పథం తో తప్పులు సరి చేసి రైతులకు రుణ మాఫీ జరిగేటట్లు బ్యాంకర్లను కోరారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్,వ్యయసాయ అధికారి రవీందర్ సింగ్, డి.సి.ఓ నాగేశ్వర రావు, జిల్లాలో ఉన్న బ్యాంక్ మేనేజర్లు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా రహిత మండలంగా తీర్చిదిద్దాలి

- పరకాల ఏసీపీ కిషోర్ కుమార్



నవతెలంగాణ-శాయంపేట

సెప్టెంబర్ 30 నాటికి శాయంపేట మండలాన్ని నాటుసారా రహిత మండలంగా తీర్చిదిద్దుతామని పరకాల ఏసిపి కిషోర్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నాటుసార తయారీదారులు, విక్రయదారులకు అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఏసిపి కిషోర్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాలు నాటుసారా తయారీదారులు, విక్రయదారులపై కేవలం కేసులు నమోదు చేసి జైలుకు పంపించారని, కొత్త ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాటుసారా తయారిపై ఉక్కుపాదం మోపుతూ కఠిననిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ఎక్సైజ్, రెవెన్యూ, పోలీస్, అగ్రికల్చర్, విద్యుత్ శాఖలు సమూలంగా నాటుసారా నిర్మూలనకు పనిచేస్తాయన్నారు. మండలంలోని సూర్యనాయక్ తండా, గంగిరేణిగూడెం గ్రామాల్లో నాటుసార తయారీ జరుగుతుందని, ఎన్నిసార్లు దాడులు జరిపిన భయంలేకుండా కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఒక్క కుటుంబం బ్రతకడానికి 100మందిని చంపుతున్నారని, నాటుసారాకు యువకులు బానిస కావడంతో 35 ఏళ్లకే యువతులు వితంతువులుగా మారుతున్నారన్నారు. ఇటీవల ఎక్సైజ్ అధికారులపై నాటుసార తయారీదారులు దాడులు చేశారని, 20ఏళ్ల క్రితం తుపాకీపట్టిన మావోయిస్టులనే తరిమితే ఛత్తీస్గఢ్ పారిపోయారని గుర్తుచేశారు. ఆధార్‌కంప్యూటరైజేషన్ చేయడంతో నాటుసార తయారీదారులు, విక్రయదారులుగా నమోదు చేస్తే ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయన్నారు. మండలంలో 50 మంది తయారీదారులు, విక్రయిదారులు ఉండగా కేవలం 21 మంది హాజరయ్యారని, మిగిలిన వారికి చెప్పాలని సూచించారు. సమావేశానికి హాజరైన మహిళలు నాటుసారా పైనే దాడులు చేస్తున్నారని, గ్రామాలలో మద్యం బెల్టు షాపులు విచ్చలవిడిగా వెలుస్తున్నాయని, వాటిని నియంత్రించడం లేదని మహిళలు ఏసీపీని ప్రశ్నించారు. బెల్ట్ షాపులపై ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని అన్నారు.

ఈ సమావేశంలో పరకాల రూరల్ సిఐ పి.రంజిత్‌రావు, ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్, ఎక్సైజ్ ఎస్సైలు సులోచన, జ్యోతి, ఎంపీడీవో ఫణి చంద్ర, ఆర్ ఐ శరత్ కుమార్, ఏఈ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లను సవరించి బడ్జెట్ పెంచాలి

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-నయీంనగర్

కేంద్ర,రాష్ట్ర బడ్జెట్‌లను సవరించి ఎస్సీ, ఎస్టీ ల జనాభా దామాషా ప్రకారం దళిత, గిరిజనులకు బడ్జెట్ పెంచాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. సామాజిక న్యాయాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులే నిదర్శనమని శంకర్ ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లను సవరించి ఎస్సీ,ఎస్టీ ల జనాభా దామషా ప్రకారం బడ్జెట్ ను పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హన్మకొండ రాంనగర్ లోని సుందరయ్య భవన్‌లో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్, డిహెచ్పియస్ జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్‌ల అధ్యక్షవర్గంగా సంయుక్తంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ దేశంలో 20 శాతం వున్న దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించలేదు. కోతల నిధులతో సంపూర్ణ సామాజిక న్యాయం సాధిస్తామని ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారన్నారు.

రాష్ట్రంలో సైతం 18 శాతం ఎస్సీ జనాభా వుందని ఎన్నికల మ్యానిఫెస్టో లో పొందుపరిచి బడ్జెట్ కేటాయింపులు మాత్రం 15 శాతం జనాభా ప్రతిపాదికనే కెటాయించి బిజెపి కేంద్ర ప్రభుత్వం బాటలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నడిచిందని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్ లో గిరిజనుల బడ్జెట్ అంకెల గారడిగి మారిందన్నారు. గత సంవత్సరం సవరించిన బడ్జెట్‌లో 12461 కోట్లు కేటాయించి ఈ ఆర్థిక సంవత్సరం కేవలం 539 కోట్లు స్వల్పంగా పెంచి 13000 కోట్లు కేటాయించారన్నారు. కేంద్రంలో మొత్తం బడ్జెట్ 48.20లక్షల బడ్జెట్ లో ఎస్సీ సబ్ ప్లాన్ కు ఎస్సీల జనాభా 20శాతం దామాషా ప్రకారం కేటాయించకుండా కేవలం 16 శాతం రూ.165492.72 లక్షలకోట్లు కేటాయించి కేంద్ర ప్రభుత్వం దళితులకు అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలో రాష్ట్ర బడ్జెట్‌ను పరిశీలిస్తే ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధికి రూ.1803 కోట్ల నిధులకు కోత కోసి కేవలం 50,180,13 కోట్లు కేటాయించిందన్నారు. ఎస్సీ ప్రత్యేక అభివృద్ధికి గత ప్రభుత్వం రూ.36750 కోట్లు కేటాయించి కేవలం 14649 కోట్ల నిధులను మాత్రమే ఖర్చు చెసిందన్నారు. 2024-25 బడ్జెట్‌లో ఎస్సీ అభివద్ధి నిధి కి 33,124.04 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. మొత్తం రాష్ట్రబడ్జెట్ 2,91,159 కోట్లు కాగా పెరిగిన దళితుల జనాభా 18 శాతం దామాషా ప్రకారం 52,409కోట్లను కేటాయించకుండా కేవలం రూ.33,124 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించకుండా ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టాన్ని ఉల్లంఘించిందన్నారు. కానీ ఇప్పటి వరకు పథకం అమలుకు మార్గదర్శకాలు విడుదలలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఇక పథకం అమలు ప్రారంభానికి ఇంక ఎన్ని నెలలు ఎదురు చూడాలని అవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విద్యానిధి కి గిరిజనులకు రూ.38 కోట్లు, దళితులకు కేటాయించిన రూ.500 కోట్లు విద్యార్థుల బకాయిలకే సరిపోవన్నారు. విద్యకు 15శాతం నిధులు పెంచుతామని ఎన్నికల హామీని తుంగలో తొక్కి కేవలం7.3 శాతమే నిధులనుమాత్రమే కేటాయించిందన్నారు. మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూళ్ళ ఏర్పాటు చెస్తామనె హామీని పక్కన పెట్టి సంక్షేమ హాస్టళ్ళ సమీకత హాస్టల్ గా మారస్తామని రెండువేల కొట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూ.7,740 కోట్లు మాత్రమే కేటాయించి, నియోజకవర్గానికి 3500,రాష్ట్రంలో 4.50 లక్షల ఇండ్లను నిర్మించనున్నదని, పేదల ఇంటికి రూ.5 లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.6లక్షల సహాయం ప్రకటించింది, కానీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు చెల్లిస్తేనే పేదల స్వంత ఇంటి కళ నేరవెరనున్నదన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచిన ప్రభుత్వం బడ్జెట్ లో మాత్రం అరకొర నిధులనే కేటాయించిందన్నారు.

గత సంవత్సరం 1,101కోట్లు కేటాయించి 850 కోట్లు ఖర్చుయ్యాయ్యాని, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.1,065కోట్లు మాత్రమే ఆరోగ్య శ్రీ కి కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో వికెసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా"జిలకర శ్రీనివాస్,పియం సి రాష్ట్ర కన్వీనర్ ఎస్.శివలింగం, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ ,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సంపత్, డిహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్ రావ్,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య, డిబిఎఫ్ రాష్ట్ర నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్,జిల్లా కార్యదర్శి మేకల అనిత, డిహెచ్ పిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సంఘి ఎలేందర్, కార్యదర్శి రొంటాల దేవా, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యాక్షులు దూడపాక రాజేందర్, జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం ఆశోక్, జిల్లా నాయకులు చందర్, సిరిమల్ల సుభద్ర, కనకం కావ్యరత్నం, స్వామి, కమాలకర్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్ల తప్పిదంతో రుణమాఫీ కోల్పోతున్న రైతులు

- ఇద్దరు రైతులకు ఒకే ఆధార్ నెంబరు నమోదు
- రూ.2 లక్షలకు పైగా క్రాప్‌లోన్ ఉండడంతో

రుణమాఫీకి అనర్హత : ఆందోళనలో రైతులు



నవతెలంగాణ-శాయంపేట

పంట రుణాల చెల్లింపుల్లో బ్యాంకర్లు ఇద్దరు రైతులకు ఒకే ఆధార్ నెంబర్ నమోదు చేయడంతో లక్ష రుణమాఫీ పథకం, తనకు వర్తించకుండా పోయిందని రైతు రేణికుంట్ల సాంబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన రేణికుంట్ల సాంబయ్య కు సర్వే నెంబర్ 501 లో ఎకరం భూమి ఉంది. పిఏసిఎస్ లో 2021 నవంబర్ 8న డిసిసిబి బ్యాంకులో 60 వేల రుణం తీసుకున్నాడు. ఇప్పటివరకు వడ్డీతో కలిపి 83,337 అయ్యింది. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మొదటి విడతలో లక్ష రుణమాఫీ ప్రకటించి అమలు చేయడంతో తీసుకున్న క్రాప్ లోన్ మాఫీ అవుతుందని సాంబయ్య సంతోషపడ్డాడు. తీర విడుదల చేసిన రుణమాఫీ జాబితాలో తన పేరు లేకపోవడంతో ఆందోళన చెందాడు. రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారిని అడగగా, రెండు లక్షల పైగా ఉందని కుటుంబం యొక్క రుణ వివరాల కాపీని అందజేశారు. ఆత్మకూర్ డిసిసిబి బ్యాంకులో తన పేరుతో ఒకే ఆధార్ నెంబర్ తో 1,49,861 క్రాఫ్ లోను, 83,337 మరో క్రాఫ్ లోను మొత్తంగా 2,33,198 ఉండడంతో ఆశ్చర్యపోయాడు. అదే గ్రామంలో రేణుకుంట్ల సాంబయ్య ఉండగా తన ఆధార్ నెంబర్ తోనే బ్యాంకర్లు తప్పిదంతో అనుసంధానం చేసి తన పేరు పై రెండు లక్షలపైగా రుణమున్నట్లు నమోదు చేయడంతో రుణమాఫీకి అర్హత కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్యాంక్ అధికారులకు తప్పిదంతో కోల్పోయిన రుణమాఫీని తనకు వర్తింప చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ విషయమై పిఏసిఎస్, సిఈఓ రాజమోహన్ ను వివరణ కోరగా తాము ఆధార్ నెంబర్లు సరిగానే నమోదు చేశామని, మండలంలో ఇప్పటివరకు 5 గురికి మరొకరి ఆధార్ అనుసంధానం కావడంతో రుణమాఫీ కాలేదని తెలిపారు. ఈ విషయాన్ని బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రస్తుతం ఏఈఓ లు రైతు వేదికలో రుణమాఫీ పై హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసి, రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని, వాటికి త్వరలో పరిష్కారం చేస్తామని తెలిపారు.

ఆశవర్కర్ల అక్రమ అరెస్టులు సరికాదు







సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

నవతెలంగాణ-భీమదేవరపల్లి

సమస్యలు పరిష్కరించాలంటూ హైదరాబాద్ కు వెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం అ ప్రజాస్వామికమని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు మహిళలని చూడకుండా అర్ధరాత్రి ఆశా కార్యకర్తల ఇంటిలోకి వెళ్లి అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారని అన్నారు. మహిళలను రాత్రి వేళలో పోలీస్‌స్టేషన్లో నిర్బంధించడం దారుణమన్నారు. గత ప్రభుత్వం మాదిరి గానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా కార్యకర్తలపై చిన్నచూపు చూడడం మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో ఆశాకార్యకర్తలను రాత్రివేళలో అరెస్టు చేయవద్దని అన్నారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ధర్మసాగర్ : ఆశ కార్యకర్తల అక్రమ అరెస్టులు సరికాదని సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి, తెలంగాణ ఆశా కార్యకర్తల వర్కర్స్ యూనియన్ గౌ రవ అధ్యక్షులు రాగుల రమేష్ మంగళవారం అన్నారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టింది. ఈ నేపథ్యంలో ఆశ వర్కర్ల ముఖ్య కార్యకర్తలను అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేయడం సరైంది కాదని అయన మండిపడ్డారు. ఆశా కార్యకర్తలు తమ న్యాయమైన కోరికలను ప్రభుత్వానికి విన్నవించే క్రమంలో వారిపై ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. ప్రతి ఆశా కార్యకర్తకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సమ్మె సందర్భంగా ప్రభుత్వం న్యాయపరంగా తమ సమస్యలను ప్రభుత్వానికి విజ్ఞాపన తెలియజేస్తుంటే, ఈ రకంగా అరెస్టులు చేయడం నియంత పాలకు నిదర్శనమని హెచ్చరించారు. ఆ ఈ విధంగా నిర్బంధంతో, నియంతన పోకడలకు పోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుంది హెచ్చరించారు. అరెస్ట్ అయిన కార్యకర్తలు కవిత, రజిత, రమాదేవి, డైరీ శోభ, ఆశ ముఖ్య కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


నయీంనగర్ : ఆశలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తుంటే అక్రమంగా అర్ధరాత్రి అరెస్టు చేసి నిర్బంధించడాన్ని సీఐటీయూ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ఆశాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచాలి అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు, సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఈ రకంగా మహిళలను అర్ధరాత్రి అరెస్టు చేయడం సరైనది కాదని ఫ్రెండ్లీ పోలీస్ అని చెబుతూనే హక్కుల కోసం పోరాడే కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరి సరిగా లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యం గురించి పదేపదే చెబుతుంది ప్రజాస్వామ్యంలో పోరాడే హక్కు మాట్లాడే హక్కు సమస్యలపై తమ అసంతృప్తిని తెలిపే హక్కు ప్రజలకు, కార్మికులకు ఉంటుందని, దీన్ని ఈ విధంగా నిర్బంధం తోటి అనచాలని చూస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుంది హెచ్చరించారు.

మత్తు పదార్థాలు సేవించడం కూడా నేరమే

- హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ జవ్వాజీ సురేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి



నిషేధిత మత్తు పదార్థాలు సేవించడం, విక్రయించడం నేరమేనని హసన్‌పర్తి ఇన్‌సెక్టర్ జవ్వాజి సురేష్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సునిత అధ్యక్షతన హసన్‌పర్తి పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్, సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సురేష్ డ్రగ్స్, సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి పలు విషయాలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం వల్ల విద్యార్థులు తమ విలువైన జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని అన్నారు. మత్తు పదార్థాల క్రయవిక్రయాలతో పాటు సేవించే వారిని కూడా ప్రభుత్వం నిందితులుగా గుర్తించి మాదక ద్రవ్యాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసి జైలుకు తరలించాలని ఆదేశాలు జారీ చేసారని తెలిపారు. మత్తు పదార్థాలు వాడే వారి మానసిక పరిస్థితులపై, సమాజంలో డ్రగ్స్‌వల్ల కలిగే దుష్ప్రబావాలతో పాటు మత్తు పదార్థాలకు బానిసలై సైబర్ క్రైమ్ నేరాలు ఏవిధంగా జరుగుతున్నాయో వాటిని విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. సైబర్ నేరాలవల్ల కలిగే అనార్థాల నుంచి ఎలా కాపాడుకోవాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ దేవేందర్, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్ భూపాలపల్లి
బుధవారం జులై 31, 2024
www.navatelangana.com



పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ డిమాండ్ చేశారు. మంగళవారం నుండి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమ బాట పట్టారు. భూపాలపల్లి మండలం లోని కమలాపూర్, మల్లంపల్లి, ఆజం నగర్, నాగారం, మహముత్తారం, తదితర పాఠశాలలను సందర్శించి సమస్యల గురించి అడిగి తెలుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాలల్లో అరకొర వసతులతో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేవని, కొన్ని పాఠశాలల్లో మంచినీటి వసతి లేదని అన్నారు. అసంపూర్తిగా ఉన్న తరగతి గదులు దర్శనమిస్తున్నాయన్నారు. క్రీడా సామాగ్రి కూడా లేని పరిస్థితి నెలకొందన్నారు. జిల్లా మొత్తం ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి సమస్యల పరిష్కారానికి పోరుబాటకు సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జయశంకర్ జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్‌పై దురుసు ప్రవర్తన సరికాదు

టీయుడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా కోశాధికారి కుమార్‌యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాళేశ్వరం పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి ఓ జర్నలిస్ట్ పై చేసిన వ్యాఖ్యలు సరికాదని టీయుడబ్ల్యూజే (ఐజేయు) భూపాలపల్లి జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జిల్లా కమిటీ పక్షాన తీవ్రంగా ఖండించారు. ఈనెల 26న కాళేశ్వరంలోని మెడిగడ్డ ప్రాజెక్టు సందర్శనకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పర్యటనకు వచ్చిన నేపథ్యంలో వార్త కవరేజ్‌కు వచ్చిన ఓ జర్నలిస్ట్ పై దురుసుగా ప్రవర్తించడం బాధాకరమాన్నారు. జర్నలిస్టులను చులకనగా చూడటాన్ని జర్నలిస్ట్ సమాజం ఖండిస్తుందన్నారు. సదరు జర్నలిస్ట్ పై జగదీశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'పాడి కౌశిక్ రెడ్డికి కృతజ్ఞతలు'

నవతెలంగాణ-గణపురం



అసెంబ్లీలో ఆటో డ్రైవర్ల పై చర్చ జరిపినందుకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి మంగళవారం ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ఆటో డ్రైవర్లు సమస్యలు పరిష్కరించాలని నెలకు రూ.10వేల వేతనం ఇవ్వాలని అసెంబ్లీ అసెంబ్లీలో చర్చలో తన గళం వినిపించారు. ఆటో డ్రైవర్లు ఈఎంఐలు కట్టలేకపోతున్నారని అద్దె తెచ్చుకొని ఆటో నడుపుతున్న డ్రైవర్ల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందనడం అభినంద నీయమన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సంపత్, వైస్ ప్రెసిడెంట్ మోష సభ్యులు, హసన్, గోపి, వెంకట్, అశోక్, ప్రవీన్, రెబ్బ రమేష్, రమేష్ గండి స్వామి, ఖలీల్, జానయ్య రమణ, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

'సరస్వతి'కి ఆత్మీయ వీడ్కోలు సత్కారం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలో గత ఐదేళ్లుగా అంగన్‌వాడీల సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహించి రామగుండం పట్టణానికి బదిలైన నేపథ్యంలో సరస్వతికి మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు బొకేలు అందజేసి శాలువాలతో ఆత్మీయ వీడ్కోలు సత్కారం కార్యక్రమాన్ని కొయ్యూర్ గ్రామంలో నిర్వహించారు. మండలంలో సూపర్ వైజర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

వైద్య శిబిరంను వైద్యాధికారి సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్



అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పంకెన ఆరోగ్య ఉపకేంద్రం పరిధి పెద్దంపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని వై ద్యాధికారి రామారావు సందర్శించారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న రోగులను పరీక్షించి మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేశారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. వారంలో కనీసం రెండుసార్లు డ్రైడే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పూణెం రామారావు, హెల్త్ అసిస్టెంట్ సత్య నారాయణ, ఏఎన్ఎం శ్రీలత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

బాధితులకు 38 మొబైల్ ఫోన్లు అప్పగింత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి సబ్ డివిజన్‌లోని 6 పోలిస్ స్టేషన్ల పరిధిలో ఇటీవల కాలంలో వివిధ కారణాల వల్ల ఫోన్లు పోగొట్టుకున్న 38మంది బాధితులకు మొబైల్ ఫోన్‌లు అప్పగించినట్లు భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు తెలిపారు మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఉత్తర్వుల మేరకు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు సిఆర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ నమోదు అయిన ఫోన్లను స్పెషల్ డ్రైవ్ ద్వారా కనుగొని బాధితులకు అప్పగించినట్టు చెప్పారు. ఎవరైనా ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకుంటే సంబం ధిత పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, చిట్యాల సీఐ మల్లేష్, డివిజన్ ఎస్ఐలు పాల్గొన్నారు.

మంత్రి పదవి కేటాయించాలి

లంబాడి జేఏసీ నాయకులు నంగావత్ భాస్కర్‌నాయక్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

లంబాడి సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని లంబాడి జేఏసీ నాయకులు నంగావత్ భాస్కర్‌నాయక్ కోరారు. లంబాడీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రి పదవి కేటాయించాలని ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం వద్ద లంబాడి సంఘాల జేఏసీ నాయకులు నాలుగు రోజులుగా నిరసన దీక్ష చేపడుతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దీపా దాస్ మున్షి కేసీ వేణుగోపాల్‌లను కలిసి వినతి పత్రం అందించారు. దీనికి సానుకూలంగా స్పందించారని నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దొంగల రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ అన్నారు. సోమవారం రాష్ట్ర ఓబీసీ మోర్చ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి రాజేందర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని మాట తప్పారని విమర్శించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, బీసీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయాలన్నారు. గొల్ల కురుమలకు రెండో దశ గొర్రెలను పంపిణీకి చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. వేముల రాజ గౌడ్, కంబాల రాజయ్య, మోర్చా రాష్ట్ర నాయ కులు బట్టు రవి, గుండా సురేష్, మాచనవేని రవీందర్, నాంపల్లి కుమార్, చెక్క శంకర్, జాడి గట్టయ్య, కంచం నరసింహమూర్తి, అనుప మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ సంబురాలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రెండో విడత రుణమాఫీపై రైతులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా విని సంబరాలు జరుపుకు న్నారు. మొదటి విడతలో లక్ష రూపాయల రుణ మాఫీ కాగా రెండో విడతలో రూ.లక్ష నుండి రూ.1,50,000 వరకు రుణమాఫీ కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. మహదేవపూర్ మ ండలంలో రెండవ విడతలో భాగంగా 433 మంది రైతుల ఖాతాల్లో రుణ మాఫీ చేశారు. మహదేవపూర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి ధర్మేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్లా తిరుపతిరెడ్డి, కాళేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వామన్ రావుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికి పంట రుణాలు మంజూరు చేయాలి

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

నవతెలంగాణ-భూపాలపల్లి



అర్హులైన ప్రతి ఒక్కరికి పంట రుణాలు మంజూరు చేయాలని జిల్లాలో రెండో విడత 8754 మంది రైతులకు 95,95,47,866 రూపాయలు రుణమాఫీ జరిగినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర మంత్రులు, సీఎస్ శాంతి కుమారి తదితరులతో కలిసి రైతులకు రెండో విడత లక్షన్నర రూపాయల రుణమాఫీ కార్యక్రమం నిర్వహించారు. ఈ రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఎల్డిఎం తిరుపతి, వివిధ బ్యాంకుల మేనేజర్లు, సహకార సంఘాల సీఈవోలు, రైతులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో 16502 మంది రైతులకు 85,00,12,230 రూపాయలు రుణ మాఫీ జరిగినట్లు తెలిపారు. మంగళవారం ప్రభుత్వం ప్రకటించిన రెండో విడత రుణ మాఫీలో 8754 మంది రైతులకు 95,95,47,866 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందని ఆయన పేర్కొన్నారు. రుణమాఫీ జరిగినందున రైతులు బ్యాంకులకు ఎలాంటి బకాయిలు లేవని అర్హులైన ప్రతి ఒక్కరికి పంట రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. మొదటి, రెండో విడతలో ఏదేని సాంకేతిక కారణాలు వల్ల రుణ మాఫీ జరగని రైతులు మండల, జిల్లా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సహకార సంఘాలు ద్వారా రుణాలు పొందిన రైతులకు రుణమాఫీ ప్రక్రియ నిధులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సహకార సంఘాల సీఈఓలను ఆదేశించారు. తదుపరి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ జరుగుతుందన్నారు.

భవనాలను పూర్తి చేసి వినియోగంలోకి తేవాలి

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

నవతెలంగాణ-భూపాలపల్లి



నిర్మాణ దశలో ఉన్న భవనాలు పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో సిపిఓ, టిజిఐఐఎస్, టిజిఈడబ్ల్యూఐడిసి, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం, మహిళా సంక్షేమశాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... పంచాయతీరాజ్ ఇంజినీరింగ్‌శాఖకు 16 అంగన్‌వాడీ భవనాలు నిర్మాణ బాధ్యతలు అప్పగించామని, టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అయినందున పనులు చేపట్టాలని సూచించారు. అప్ గ్రేడ్ చేసినవి, మరుగుదొడ్లు, మంచినీరు సౌకర్యం కల్పించాల్సిన భవనాల పనులు చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. నిర్మాణం పూర్తయిన భవనాలు ప్రారంభోత్సవాలు చేసేందుకు నివేదికలతో పాటు షెడ్యూల్ ఇవ్వాలని అన్నారు. చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య పనులు 15 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 90 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు చేపట్టగా వాటిలో 63 భవనాలు పురోగతిలో ఉన్నాయని, 12 భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని, మిగిలిన 15 భవనాల పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని టిజిఐఐఎస్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణాలు పూర్తి అయిన భవనాలు ప్రారంభించడానికి షెడ్యూల్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సీపీఓ శామ్యూల్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, మహిళా సంక్షేమ అధికారి చిన్నయ్య, టిజిఈడబ్ల్యూఐడిసి ఈఈ నరేందర్ రెడ్డి, పిఆర్ ఈఈ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం.. రూ. 5లక్షల మేర ఆస్తి నష్టం

నవతెలంగాణ-మల్హర్‌రావు




మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన వడ్రంగి వత్తిదారుడు కొండపర్తి బత్కయ్య ఇల్లు ఆదివారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో కాలిపోయింది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న ద్విచక్రవాహనం, కలపకోత మిషన్, వస్తువులు తయారు చేసేందుకు తెచ్చిన కలప పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదిలా ఉండగా బత్కయ్య కూతురు వివాహం ఆగస్టు 18న ఉండగా పెండ్లి సామానులు కొనుగోలు చేసేందుకు ఆదివారం కుటుంబ సభ్యులంతా మంచిర్యాల జిల్లా చెన్నూరు వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో అగ్నిప్రమాదం జరగడంతో ఎలాంటి ప్రాణనష్టం జరుగకపోగా పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. కూతురి వివాహం కోసం తీసుకువచ్చి సామగ్రి సైతం కాలి బూడిదైందని, సుమారు రూ.5 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని అఖిలభారత విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి అందె భాస్కరాచారి కోరారు.

కాళేశ్వరం వద్ద పెరుగుతున్న గోదావరి

- **మేడిగడ్డ బ్యారేజ్ 85 గేట్లు ఎత్తివేత**
- **7,71,850 క్యూసెక్కుల నీటి విడుదల**

నవతెలంగాణ-మహదేవపూర్



తెలంగాణ, మహారాష్ట్రలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో గోదావరి ప్రాణహిత నదులకు వరద ప్రవాహం పోటెత్తి మంగళవారం మేడిగడ్డ బ్యారేజ్‌కి 7,71,550 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. అన్నారం బ్యారేజీకి 6,6 70క్యూసెక్కుల నీటి ప్రవాహం రావడంతో 66 గేట్లు ఎత్తి అదే స్థాయిలో దిగువకు వదులుతున్నారు. భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండడంతో ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. కాళేశ్వరం త్రివేణి సంగమం 11.040 మీటర్ల వద్ద ప్రవాహం కొనసాగుతోంది.

100పడకల ఆస్పత్రి సూపరింటెండెంట్, వైద్యులపై చర్యలు తీసుకోవాలి

- **భూపాలపల్లి నివాసి పి రాజేందర్**

నవతెలంగాణ-భూపాలపల్లి



100పడకల ఆస్పత్రి సూపరింటెండెంట్ తోపాటు వైద్యులపై చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి నివాసి పిప్పాల రాజేందర్ కోరారు. మంగళవారం హైదరాబాదులో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వాణిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన తన అక్క సాగి స్వరూపకు తీవ్ర గాయాలై భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆస్పత్రిలో జూన్ 10న అడ్మిట్ అయినట్టు తెలిపారు. అప్పటి నుండి శ్వాస సంబంధిత సమస్యతో పాటు ఇతర సమస్యతో ఇబ్బంది పడుతుండగా వైద్యులకు విన్నవించినా పట్టించుకోలేదని అన్నారు. ఈ విషయంపై హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్‌కు పలుమార్లు ఫోన్ చేసినప్పటికి ఇబ్బంది ఏమి లేదని డిశ్చార్జి చేయొచ్చని చెప్పి ఈనెల 14న డిశ్చార్జి చేశారని అన్నారు. ఇంటికి తీసుకవెళ్ళిన తరువాత మళ్లీ ఇబ్బంది పడుతుంటే హన్మకొండలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా ఎక్స్రే, స్కానింగ్ చేసి నాలుగు పక్క బొక్కలు విరిగి బ్లెడ్ బ్లీడింగ్ అయి ఇన్ఫెక్షన్ అయిందని, ఇంత సీరియస్‌గా ఉన్నప్పటికి ఎందుకు హాస్పిటల్‌లో చూపించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారని, వారు చెప్పేంత వరకు తమకు తెలియ లేదని అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆస్పత్రి వైద్యులు 5రోజులు హాస్పిటల్లో ఉంచుకొని వైద్యం చేస్తున్నట్లు నటిస్తూ సమస్య లేదని డిశ్చార్జి చేశారని ఆరోపించారు. దీంతో తమ అక్క చావుబతుకుల మధ్య కొట్టు మిట్టాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్పటల్ కు వచ్చే పేద ప్రజలకు తన సిబ్బందితో సూపర్డెంట్ నవీన్ కుమార్ బంధువుల ప్రైవేటు ఆస్పత్రి పరకాలలోని లలిత నర్సింగ్ హోమ్ వెళ్లాలని సూచిస్తున్నారని ఆరోపించారు. బాధ్యులపై విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎంజీఎం హైస్కూల్‌లో 'మాక్ పోలింగ్'

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ లో మంగళవారం మాక్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ఏర్పాటు చేశారు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో జరుగు ఎన్నికల విధానం ప్రజాస్వామ్య విలువల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా పాఠశాల నిర్వహణ, క్రమశిక్షణలో విద్యార్థులు కీలక భాగస్వామ్యం పోషించే వీలుగా మాక్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ నియమావళి అనుసరించి ఎన్నికల ప్రక్రియను కొనసాగించామని, తద్వారా పాఠశాలలో కల్పించే మౌలిక వసతుల పట్ల, విద్యార్థుల క్రమశిక్షణ ఉల్లంఘన పట్ల సవరణలు చేయడానికి వీలుంటుందని అన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ పటిమను పెంపొందించవచ్చునని అన్నారు. బాలుర స్కూల్ ప్యూపిల్ లీడర్ టి శ్రీ హర్ష, అడిషనల్ స్కూల్ ప్యూపిల్ లీడర్ ఎ శ్రీ చరణ్, బాలికల స్కూల్ ప్యూపిల్ లీడర్ ఎం శ్రీనిజ, అడిషనల్ స్కూల్ ప్యూపిల్ లీడర్ ఆర్ నిత్యశ్రీ గా ఎన్నికయ్యారు. వారికి పుష్పగుచ్ఛం అందజేసి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్,ఎన్నికల అధికారులు ఉపాధ్యాయులు, పీడీ, పీఈటీ పాల్గొన్నారు.

'పరిపాలనకు తలమానికం కలెక్టరేట్'

నవతెలంగాణ-భూపాలపల్లి

కలెక్టరేట్ పరిపాలనకు తలమానికమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయపు వివిధ శాఖల సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలు సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. కార్యాలయపు ఉత్తర ప్రత్యుత్తరాలు ఈ ఫైలింగ్‌లో నమోదు చేయలన్నారు. సిబ్బంది తక్కువగా ఉన్న సెక్షన్ల లో సిబ్బందిని నియమించాలని అన్నారు. ఇన్వార్డ్, అవుట్ వార్డు దరఖాస్తులు రిజిస్టర్‌లో నమోదులు చేస్తూ సంబంధిత శాఖల అధికారులకు పంపాలని, తప్పని సరిగా అందచేసిన లేఖలకు సంతకం తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులు వెబ్సైట్‌లో అప్ లోడ్ చేయాలని సూచించారు. ఫైల్స్ పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని చెప్పారు. ఐడిఓసి కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఐడిఓసి కార్యాలయం పరిశుభ్రతకు నియమించిన సిబ్బందికి క్రమం తప్పక వేతనాలు మంజూరు చేయాలని, వేతనాలు చెల్లింపులో జాప్యం చేయొద్దని అన్నారు. కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలని, ప్లాస్టిక్ ను వినియోగించొద్దని సూచించారు. వివిధ సేవల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఓ ఖాజా మోహినుద్దీన్, పర్యవేక్షకులు శ్రీనివాస్, అబ్బాస్, వివిధ సెక్షన్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



పోలిస్ సిబ్బంది డయల్ 100, 112 నంబర్లకు బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి డయల్ 100, 112 కాల్స్‌పై స్పందన, జిల్లా అధికారులు, సిబ్బంది పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, స్కూల్స్, కాలేజీలు, బస్టాండ్, రద్దీ ప్రాంతాల్లో విజుబుల్ పోలిసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. నేరాలు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను ఎస్‌హెచ్‌ఓలు సందర్శించాలని ఆదేశించారు. కాల్స్ వచ్చిన తర్వాత బాధితులను చేరుకునే సమయం తగ్గేలా సమర్థవంతంగా పనిచేయాలని, తొందరగా సంఘ టనా స్థలాన్ని చేరుకుంటే పోలీసులపై ప్రజల్లో మరింత నమ్మకం ఏర్పడు తుందని తెలిపారు.

ఆవిష్కరణలకు అవగాహన కల్పించాలి

- **ఇంటర్మీడియట్ నోడల్ అధికారి దేవరాజన్**

నవతెలంగాణ-భూపాలపల్లి



ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణలకు దరఖాస్తు చేసేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి దేవరాజన్ తెలిపారు. ఇంటింటా ఇన్నివేషన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికి రాష్ట్ర ఇన్నివేషన్ సెల్ ఆవిష్కరణలు కోరిన అంశంపై మం గళవారం తన కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను వినియోగించేందుకు ఇదొక అవకాశమని అన్నారు. జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు సంక్షేమ శాఖల విద్యార్థులు ఆవిష్కరణలు త యారు చేయాలని సూచించారు. ఎలాంటి వయోభేదం లేదని చిన్నా, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. మన చుట్టు పక్కల ఉన్నటువంటి సమస్యలని ఇన్నోవేషన్‌గా తీర్చిదిద్దాలనుకునేవారికి ఇదొక అవకాశమని అన్నారు. ప్రభుత్వం కూడా ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలి పారు. పూర్తి వివరాలకు జిల్లా కో ఆర్డినేటర్ జాడి నరేందర్9440411878లో సంప్రదించొచ్చని సూచించారు.

జిల్లా సంక్షేమ అధికారిగా చెన్నయ్య


నవతెలంగాణ-భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంక్షేమ అధికారిగా కె .చెన్నయ్య నియమించబడ్డారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలోని డీడబ్ల్యూఓ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఆయన వెంట సీడీపీఓ అవంతి ఉన్నారు. పందిపంపుల గ్రామంలో తనిఖీలు మావోయిస్టు వారోత్సవాలు సందర్భంగా భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు ఆధ్వర్యంలో భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, భూపాలపల్లి ఎస్సై సుధాకర్ సిబ్బందితో భూపాలపల్లి మండలం పందిపంపుల గ్రామంలో తనిఖీలు నిర్వ హించారు. చట్ట వ్యతిరేక పని చేసే వ్యక్తులకు సహకరించొద్దని సూచిం చారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు గ్రామంలోకి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

నూతన సీఐని కలిసిన పీఎల్ఓలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ నూతన సీఐగా రామచంద్రరావు ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఆయను స్థానిక సర్కిల్ కార్యాలయంలో మంగళవారం పీఎల్ఓలు లక్ష్మీనారాయణ కొక్కు(పలిమెల పీఎస్), సందీప్ రాజ్(కాళేశ్వరం పీఎస్), రజిని(మహాదేవపూర్ పిఎస్), వెంకటేష్ పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి రైతుకు రుణ మాఫీ

జిల్లాలో రెండు విడతల్లో మొత్తం రూ. 330 కోట్ల రుణమాఫీ

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో రెండు విడతల్లో మొత్తం రూ.330 కోట్ల రుణమాఫీ జరిగినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. అసెంబ్లీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో విడత రైతు రుణ మాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రెండో విడత రైతు రుణ మాఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు రుణ మాఫీ వర్తిస్తుందని పేర్కొన్నారు. రైతులు అధైర్యపడొద్దన్నారు. రైతులకు రుణ మాఫీలోఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని బ్యాంకు అధికారులకు సూచించారు. అలాగే గ్రామాల వారీగా షెడ్యూల్ సిద్ధం చేయాలని, రైతుల వివరాలతో క్లస్టర్ ను రూపొందించకోవాలని, బ్యాంకు అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయం తో పనిచేయాలని, అదే విధంగా రైతులు కూడా బ్యాంక్, వ్యవసాయ శాఖ అధికారులకు పూర్తిగా సహకరించాలని కోరారు. జులై 18న మొదటి విడతలో జిల్లాలోని మూడు నియోజకవర్గాలలోని 12 మండలాల వారీగా 26,374 మంది రైతులకు గాను రూ. 149.35 కోట్ల రుణ మాఫీ చేయడం జరిగిందని, రెండో విడతలో 17,419 మంది రైతులకు గాను రూ. 180 కోట్ల రుణ మాఫీ చేయడం జరిగిందన్నారు. రెండు విడతల్లో మొత్తం రూ. 330 కోట్ల రుణ మాఫీ జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. రెండో విడత రుణ మాఫీలో భాగంగా జిల్లా కలెక్టర్ సమక్షంలో పలువురు రైతులు ఆనందంతో తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. నర్మెట మండలం, కన్నెబోయిన గూడెం గ్రామానికి చెందిన రైతు లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులు రుణ మాఫీ వలన ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని, చిన్న సాంకేతిక సమస్య రావడంతో కలెక్టర్ కు విన్నవించగా, వెంటనే తగిన చర్యలు చేపట్టాలని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. అలాగే ఘనపూర్ (స్టేషన్)కు చెందిన రైతు సిద్ధ మల్లేశం మాట్లాడుతూ ప్రభుత్వం అనుకున్న సమయంలో రైతు రుణ మాఫీ జరగడం సంతోషదాయకమని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి అదే విధంగా జిల్లా కలెక్టర్ లకు ధన్యవాదాలు తెలిపారు. దేవరుప్పుల మండలానికి చెందిన మహిళా రైతు మాట్లాడుతూ రుణ మాఫీ వలన పేద రైతులకు ఎంతో లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం రైతులకు రూ. 180 కోట్ల రుణ మాఫీ చెక్కును అదనపు కలెక్టర్లతో కలసి జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో డిఏఓ వినోద్ కుమార్, ఆర్డీఓ కొమురయ్య, డిసిఓ రాజేందర్ రెడ్డి, ఎల్డీఎం శ్రీధర్, బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

బీఆర్ఎస్ రహిత నియోజకవర్గం గా పాలకుర్తి

కార్యకర్తలు అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటా

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో గల బృందావన్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ పిలుస్తుంది రా కదలిరా కార్యక్రమంలో భాగంగా కొడకండ్ల మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య, బీఎస్పీ నియోజకవర్గ నాయకురాలు పంజా కల్పన, నాయకులు కమ్మగాని పరమేశ్వర్ అవినీతి సోమేశ్వరరావు లతోపాటు నియోజకవర్గంలోని సుమారు 1500 మంది బీఆర్ఎస్, బీఎస్పి పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కొడకండ్ల, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ల అధ్యక్షులు రాపాక సత్యనారాయణ జాటోతు హమ్యా నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ రహిత నియోజకవర్గం గా పాలకుర్తిని తీర్చి దిద్దడమే లక్ష్యమన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేసేందుకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తామని తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కషి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా రైతును రాజు చేయాలన్న దఢ సంకల్పంతో మొదటి, రెండవ విడత రుణమాఫీలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆగస్టు 15 వరకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో అమలు చేస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఝాన్సీ రెడ్డికి గజమాలతో స్వాగతం పలికారు. కోలాట బందాలతో కలిసి ఝాన్సీ రెడ్డి నత్యం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాల ఇన్చార్జి హనుమాండ్ల తిరుపతి రెడ్డి,మండలాల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధారావత్ సురేష్ నాయక్, నల్ల శ్రీరాములు, ముద్దసాని సురేష్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మండల ప్రధాన కార్యదర్శి భైరవ్ భార్గవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, బండిపెల్లి మనమ్మ, గాదపాక భాస్కర్, బైకాని ఐలేష్ యాదవ్, మాదాసు హరీష్, తొర్రూరు సొసైటీ చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావు, మాజీ ఎంపీపీలు కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గడ్డం యాకసోమయ్య పాల్గొన్నారు.

నమిలిగొండలో చర్చి కూల్చివేత

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని నమిలిగొండ గ్రామ శివారులో నిప్రభుత్వ స్థలంలో సిమెంటు ఇటుకలు, రేకులతో నిర్మించిన ఫెయిత్ హోమ్ చర్చికి ప్రభుత్వ పరమైన ఎలాంటి అనుమతులు లేవని రెవెన్యూ అధికారులు మంగళవారం జేసీబీతో కూల్చివేశారు. గత కొన్ని ఏండ్లుగా ఈ స్థలంలో చర్చ్ నిర్వహిస్తున్నామని, గ్రామ పంచాయితీ అనుమతి, సంబధిత విద్యుత్తు బిల్లును కూడా చెల్లిస్తూ వస్తున్నామని చర్చి నిర్వాహకులు పాస్టర్ ఫిలిప్ తెలిపారు. ఇటీవల తమ చర్చిని పునరుద్ధరణ చేసే క్రమంలో రెవెన్యూ అధికారులు తమను సంప్రదించకుండా ఏలాంటి నిర్మాణం చేపట్టకూడదని తెలిపారని, కాగా మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి చర్చించేలోపే అత్యుత్సాహంతో రెవెన్యూ అధికారులు చర్చిని కూల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రెవెన్యూ అధికారుల వివరణ కోరగా సర్వే నంబర్ 175 ప్రభుత్వ స్థలం, ఇందులో ఎలాంటి అనుమతులు లేకుండా ఫెయిత్ హోం ప్రార్థన మందిరం వెలిసింది. ధర్మసాగర్ కు చెందిన ఓ వ్యక్తి రెవెన్యూ అధికారుల అనుమతులు లేకుండానే రేకుల షెడ్డు నిర్మించారని ప్రభుత్వ భూమిలో ఏలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని, పలుమార్లు హెచ్చరరించినట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం కూల్చివేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

పారిశుధ్య పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

నవతెలంగాణ-జనగామ



ప్రతి వార్డులో పారిశుధ్య పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జనగామ మున్సిపల్ పరిధిలోని 3 వార్డు బాలాజీ నగర్ లో గల నాళా ను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పింకేశ్ కుమార్ తో కలసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మురుగునీరు, వర్షపు నీరు ఎక్కడ ఆగకుండా నేరుగా దిగువ కి ప్రవహించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలు పడుచున్నందున అంటు వ్యాధులు ప్రబలకుండా అలాగే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణంలో ఎక్కడ సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని వార్డులో పారిశుధ్య పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని , మున్సిపల్ సిబ్బంది వార్డులలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సెలర్ సుధ, ఏ. ఈ మహిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

విద్యారంగాన్ని పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం

నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సీఎం రేవంత్ రెడ్డి, వివిధ శాఖల మంత్రుల సహకారంతో నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివద్ధి చేస్తానని ఎమ్మెల్యే మామిడాల ఎస్ఎస్వి రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో పాలకుర్తి నియోజకవర్గంలో విద్యారంగం భ్రష్ట పట్టి పోయిందని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు లేకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థిని విద్యార్థులకు శాపంగా మారిందని తెలిపారు. పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు ఉన్నప్పటికీ డీఎస్సీ ద్వారా భర్తీ చేయలేదని విమర్శించారు. ఇంటర్నేషనల్ తరహాలో గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు విద్యను అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల కతజ్ఞతలు తెలిపారు. విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో 21 వేల కోట్లు కేటాయించడం హర్షనియమన్నారు. వేర్లు బాగుంటేనే చెట్టు బలంగా ఉంటుందని, విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తేనే విద్యార్థిని విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని సభ దష్టికి తీసుకువచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని, గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు విద్య అందని ద్రాక్షల మారడంతో లక్షల రూపాయల ఫీజులను భరిస్తూ ఆర్థిక భారంతో గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు విద్యను ఆశ్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక విద్యార్థిని, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన చెందారు. నియోజకవర్గంలో పల్లెబాట సందర్భంగా పాఠశాలలను సందర్శించినప్పుడు అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. పాఠశాలల్లో నెలకొని ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కత నిశ్చయంతో ఉందని అన్నారు. విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్యాకేజీ 6 లో చేపట్టిన పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా రిజర్వాయర్ పనులు నిలిచిపోయాయని తెలిపారు. జె చొక్కా రావు దేవాదుల వరద కాలువతో పాటు కాలువల మరమ్మతులు పూర్తి కాలేదని అన్నారు. గత 15 సంవత్సరాలుగా వరద కాలువల మరమ్మతు చర్యలు చేపట్టకపోవడంతో తన సొంత ఖర్చులతో 30 కిలోమీటర్ల మేర కాలువకు ఇరువైపులా చెట్లను తొలగించి రైతులకు సాగునీరు అందించామని తెలిపారు. పాలకుర్తి చెన్నూర్ రిజర్వాయర్ ల ద్వారా పాలకుర్తి నియోజకవర్గం లో సుమారు 78 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. రిజర్వాయర్ పనులు పూర్తి చేయకుండా కమిషన్లకు కకతి పడిన గత పాలకులు, పాత కాంట్రాక్టర్ రద్దుచేసి కొత్త కాంట్రాక్టర్ కు పనులు అప్పగించి కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు. రిజర్వాయర్ నిర్మాణ పనుల కోసం పాత ఎస్టిమేంట్ ను రద్దు చేసి



కొత్త ఎస్టిమేంట్ ద్వారా పనులు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. వేలకోట్ల రూపాయలు వెచ్చించిన 35% రిజర్వాయర్ పనులు పూర్తి కాలేదని రైతులను గత పాలకులు చిన్నచూపు చూశారని విమర్శించారు. రైతును రాజును చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చామని, హామీ ప్రకారమే మొదటి విడత లక్షలపు రెండో విడత లక్షన్నర వరకు మాఫీ చేసి రైతు కళ్ళలో ఆనందాన్ని చూస్తున్నామని తెలిపారు. అభివద్ధితోపాటు ప్రజా సంక్షేమంలో పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రభాగాన నిలిపి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని అసెంబ్లీలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.

ధర్నాను అడ్డుకునేందుకు అక్రమ అరెస్టులు

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

సీఐటీయూ ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్

నవతెలంగాణ-జనగామ

గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాను అడ్డుకునేందుకే సిఐటియు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేస్తున్నారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు విజయేందర్ అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా కార్యక్రమ పిలుపులో భాగంగా జనగామ జిల్లా నుండి వందలాది మంది గ్రామపంచాయతీ కార్మికులు ఇందిరా పార్క్ ధర్నాకు తరలి వెళ్తున్నారని ధర్నాను అడ్డుకోవడం కోసం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్ ను మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన ఇంటి వద్ద పోలీసులు అరెస్టు చేశారు. విజయేందర్ ను అక్కడి నుండి జనగామ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా విజయేందర్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో పోలీసులు ఉద్యమాలను ఆపలేరని అన్నారు. ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల ప్రజల, కార్మికుల



హక్కులను కాలరాసిందన్నారు. 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ పరిపాలనకు ప్రజలు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారు అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రశ్నించే గొంతులను, కార్మిక హక్కులను హరించే విధంగా ముందస్తు అక్రమ అరెస్టులు చేసి ఉద్యమాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజా ఉద్యమాలను, కార్మిక ఉద్యమాలను ఎంత అనచాలని చూస్తే అంతకు రెట్టింపు స్థాయిలో ఉవ్వెత్తున కార్మిక ఉద్యమాలు ఎగిసిపడతాయని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని వారు కోరారు.



జీడికల్ రోడ్డును పట్టించుకునేది ఎవరు?

గుంతలమైన ప్రధాన రోడ్డు ఇబ్బందుల్లో ప్రజలు ప్రయాణికులు

సిపిఎం మండల కార్యదర్శి తూటి దేవదానం

నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ పట్టణంలో హైదరాబాద్-వరంగల్ జాతీయ కళ్లెం కమాన్ నుండి జీడికల్ గ్రామ వరకు మోత్కురు ప్రధాన రహదారి గుంతల మయమై ప్రజలు ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు పడుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తూటి దేవదానం మండిపడ్డారు.మంగళవారం మండలం లోని జీడికల్ గ్రామంలో గ్రామస్థుల తో కలిసి రోడ్ల పరిస్థితి లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కళ్లెం కమాన్ నుంచి జీడికల్ గ్రామంలో స్వయంభువుగా వేలసిన శ్రీ వీరాచల శ్రీ రామచంద్రస్వామి దేవాలయం వరకు డబుల్ రోడ్డు మంజూరు అయిందని ఆ ప్రభుత్వం పట్టించుకోకుండా పోయిందని ఆరోపించారు. ప్రతిరోజు ప్రయాణికులతో రద్దీగా ఉండే రహదారి గుంతలు పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ప్రమాదాల గురవుతున్నప్పటికీ అటు అధికారులు కానీ ఇటు ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు మామూలుగా వచ్చిన వర్షాలకి రోడ్లన్నీ గుంతలు పడి ప్రజలు తీవ్ర ఇరుకట్లు పడుతున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జీడికల్ కు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను ఐక్యత చేసి ఉద్యమాలను ఉద్ధతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లుట్ల యాదగిరి, గుండెబోయిన బాలయ్య, రాజు , బాలమ్మ , అంగడి రాములు, వేణు, నర్సయ్య, రాంనర్సయ్య, అంజయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గంజాయిని తరిమికొట్టాలి : డీసీపీ

నవతెలంగాణ-తరిగొప్పుల

అందరం కలిసికట్టుగా సమాజానికి ప్లేగు వ్యాధి ల పట్టిపీడిస్తున్న గంజాయిని తరిమికొట్టాలని జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపి వరంగల్ కమిషనరేట్ ఆదేశాల మేరకు మండల పరిధిలో గంజాయి నివారణ అమ్మకాలపై సమాచారం ఏర్పాటు చేసుకొని, నమ్మదగిన సమాచారం మేరకు మండల పరిధిలోని ఎన్య నాయక్ తండ క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహించగా 40 వేల రూపాయల గల 1.565 కేజీ ల భీమదేవరపల్లి వంటిమామిడి తండా గంజాయిని భూక్య రమేష్ అలియాస్ రమ్మీ, తరిగొప్పుల మహమ్మద్ జలీల్ (26) పట్టుకో బడటం జరిగిందన్నారు, ఇట్టి గంజాయిని రమేష్ అనే వ్యక్తి కరీంనగర్ నుంచి తీసుకువచ్చి మండలానికి చెందిన మటన్ వ్యాపారి జలీల్ కీ అమ్ముతున్నాడు. జలీల్ మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గల గ్రామాల్లో యువతకు టార్గెట్ చేసుకొని 100,500 ప్యాకెట్ల రూపకంగా మార్చి అమ్ముతున్నాడని, పోలీసు వారు పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ తరలించారన్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాలలో



ఎక్కడ ప్రభుత్వ నిషేధిత గంజాయి ఆనవాళ్లు కనిపించిన, సరఫరా అయినట్టు అనిపించిన వెంటనే 100 నెంబర్ కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడమే కాకుండా తగిన రివార్డు అందజేస్తామని డిసిపి అన్నారు. అలాగే గంజాయిని పట్టుకున్న స్థానిక ఎస్సై అయ్యల శ్వేత, సిబ్బందినీ సిపి అభినందించారని, మేము కూడా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపి పార్థసారధి, సిఐ సాయి రమణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

నవతెలంగాణ-నర్మెట్ట

జనగామ డీసీసీ ఆఫీస్ ఎన్నికల ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గంగమ్మ రెడ్డి అన్నారు. మంగళ వారం జనగామ జిల్లా కేంద్రం లో కలెక్టర్ కార్యాలయంలో రైతు రుణమాఫీ రెండో విడత నిధుల ఖాతాలలోకి విడుదల చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో రూ. లక్ష నుంచి లక్షన్నర వరకు రుణమాఫీ కోసం రూ.6190.01 కోట్ల నిధులు విడుదల కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆర్ గ్యారెంటీలను కచ్చితంగా నెరవేరుతుందని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. లో ఈ కార్యక్రమంలో భాగంగా నర్మెట్ట సంతోషి, బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ విశ్వ ఏఈఓ జగదీష్,జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి,లిలి రాష్ట్ర ఓబీసీ ఎల్ కార్యదర్శి పరీదుల యాదయ్య,జిల్లా కార్యదర్శి భూక్య జయరా నాయక్, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు భానోత్ బాల్ సింగ్ నాయక్,నర్మెట్ట మండ ల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీ నారాయణ, అధికార ప్రతినిధి బైరగోని అంజయ్య, మాజీ ఎంపిటిసి వంగా భూపాల్ రెడ్డి, ఓబిసిఎల్ మండల అధ్యక్షులు బండి అశోక్, పలు గ్రామ శాఖ అధ్యక్షులు పండ్ల బాల్ నర్సు, జడల రమేష్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు

నవతెలంగాణ-జనగామ

విద్యారంగ అభివద్ధి పై ప్రభుత్వ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అందుకు నిరసన తెలిపిన విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమంగా పోలీసులు పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ నాయకుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐజిల్లా అధ్యక్షుడు దడిగే సందీప్ కుమార్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు వంగ ప్రణీత్ రెడ్డిటి జివిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల న్యాయమైన డిమాండ్ కోసం నిరసన తెలుపుతే పరిష్కారం చూపకుండా విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుంద న్నారు. ప్రజా పాలనలో నిరసన తెలుపుతే అక్రమ కేసులు బనాయించడం సరైనది కాదని విమర్శించారు. కానీ కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితో ఎస్సై శ్వేతా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సందీప్, ధర్మభిక్షం లపై అక్రమ కేసులు నమోదు చేశారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ కేసులు నమోదు చేస్తూ విద్యార్థులకు అన్యాయం చేస్తుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ రూ. 8000 కోట్లు వరకు ఉన్నాయని అన్నారు. సంక్షేమ హాస్టళ్ల సమస్యలు అక్కడే ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారం చూపకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం



ఆడుతుందని అన్నారు. జనగామలో అనేక రాజకీయ పార్టీ నాయకులు ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేస్తున్న కేసులు నమోదు చేయాని పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థి హక్కుల కోసం పోరాటం చేస్తే నిరసన వ్యక్తం చేస్తే సమస్యలు పరిష్కారం చూపకుండా కేసులు నమోదు చేయడం నిర్బంధం అవుతుంది అని విమర్శించారు. చట్టం అందరికీ సమానంగా వర్తింప చేయాలని పోలీసులను కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల చౌరస్తాలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, టి జి వి పి జిల్లా కార్యదర్శి తుంగా కౌశిక్, ఆయా విద్యార్థి సంఘాల నాయకులు రాహుల్, అభిరామ్, పవన్, సుమా, లవకుమార్, ఆర్య, మురళి కష్ణ , శ్రీనాథ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఆర్టీసీ జనగామ డిపో పరిధిలో ఈ నెల 31న(బుధవారం) డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్ టి సి డిపో మేనేజర్ స్వాతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలోని బచ్చన్నపేట, దేవరుప్పుల, లింగాల ఘన్ పూర్, నర్మెట్ట, తరిగొప్పుల, రఘునాథపల్లి, మద్దూర్, పాలకుర్తి మండలాల పరిధిలో గల గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సు సర్వీస్ సేవలకు సంబంధించి తమతమ సమస్యలతో పాటుగా సూచనలు సలహాలను తెలిపేందుకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 31న బుధవారం సాయంత్రం 05.00 గంటల నుంచి 06.00 వరకు 9959226050 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని, ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటమొద్దు

ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గందసిరి జ్యోతి బసు



నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గందసిరి జ్యోతి బసు డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబాబాద్‌లో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానుకోట తహసీల్దార్ కార్యాలయంలో విద్యార్థుల ధ్రువీకరణ పత్రాల విషయంలో ఒక మహిళ అధికారి విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేసూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. దరఖాస్తు చేసుకున్న ధృవపత్రాలు రిజెక్ట్ చేస్తోందని అన్నారు. దీంతో విద్యార్థులు పలుమార్లు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. జిల్లా లోని మహబాద్ మండల తాసిల్దార్‌కు రెవెన్యూ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ ఆలస్యం చేయకుండా త్వరగా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున అందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుండ్ల రాకేష్, నాయకులు మహేష్, వినయ్, ప్రణయ్, మనోజ్ పాల్గొన్నారు.

గుండెపూడి మీదుగా సూర్యాపేట బస్సు సర్వీస్ నడపాలి



నవతెలంగాణ -మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామం మీదుగా మహబూబాబాద్ -సూర్యాపేట వరకు ఆర్టీసీ బస్సు సర్వీస్ నడపాలని సీపీఐ(ఎం) గ్రామ శాఖ డిమాండ్ చేసింది. మంగళవారం మహబూబాబాద్ లోని ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామశాఖ నాయకులు గుండగాని మధుసూదన్ మాట్లాడుతూ... మహబూబాబాద్ టు సూర్యపేట వయా గుండెపుడి, బురహాన్ పురం గ్రామాల మీదుగా గతంలో ఆర్టీసీ బస్సు నడిచేదని, ఈ బస్సు రద్దు చేయడంతో విద్యార్థులు ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రైవేటు వాహనాల ప్రయాణం నివారించాలంటే వెంటనే ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరారు. స్పందించిన డిపో మేనేజర్ సర్వే అనంతరం బస్సు సర్వీస్ నడుపుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు అల్లి శ్రీనివాసరెడ్డి, గ్రామ నాయకులు ఎస్కె షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి : కాంగ్రెస్



నవతెలంగాణ-మహబూబాబాద్

బయ్యారం కేంద్రంగా ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ పోరాట కేసులో భాగంగా మంగళవారం కాంగ్రెస్ సీపీఐ నేతలు భరత్ చందర్‌రెడ్డి, నవీన్, మేక వీరన్న, దస్రునాయక్ కేదాసు రమేష్, యాకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా భరత్ చందర్ రెడ్డి, రేషపల్లి నవీన్ మాట్లాడుతూ... కేంద్ర బీజేపీ ప్రభుత్వం పదేండ్ల పాలనలో విభజన చట్టంలో ఉన్న బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడంలో విఫలమైందని అన్నారు మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ వెంటనే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని బీజేపీ 8మంది ఎంపీలు ఢిల్లీలో మోడీతో కొట్లాడి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించేలా చర్యలు తీసుకోకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సమస్యలు పరిష్కరించాలి : జర్నలిస్టులు

నవతెలంగాణ-గూడూరు

ఏజెన్సీ మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని టీయూడబ్ల్యూజె(ఐజెయు) గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో గూడూరు మండల కేంద్రంలో మంగళవారం జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ స్వేతకు వినతిపత్రం అందజేశారు. గూడూరు మండల పరిషత్ కార్యాలయం నుండి అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ చేపట్టి స్తూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ఏజెన్సీ మండలాల్లో జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని, ఏజెన్సీ మండలాల జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించాలని కోరారు. ఏజెన్సీ మండలాల విలేకరులకు హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజెయు) మండల అధ్యక్షుడు గుర్రపు ఏకాంబరం, జిల్లా ఉపాధ్యక్షులు ముక్తవరం సత్యనారాయణ, కోరే పాపయ్య, మండల కార్యవర్గం కరుణాకర్ రెడ్డి, బోడ రాజు, సురేష్, యాదగిరి,నవనీత్, వీరస్వామి, వెంకటేష్, రాకేష్, అజయ్‌కుమార్, యాహుబలి, నరేష్, ఎస్‌టి జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భానోతు లక్ష్మణ్ నాయక్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.



క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-గార్ల

కాంగ్రెస్ పార్టీని అప్రతిష్ట పాలుచేస్తున్న మండలానికి చెందిన కొందరు నాయకులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు మంగళవారం జిల్లా అధ్యక్షుడు జెభరత్ చంద్రా రెడ్డికి వినతిపత్రం అందించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి సమాచారం తెలుపకుండ కొందరు నాయకులు రహస్య సమావేశాలు నిర్వహిస్తూ, కార్యక్రమాలు చేపడుతూ పార్టీ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియా గ్రూపులలో తప్పుడు ప్రచారం చేస్తూ పార్టీ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

'డప్పు బాబు'కు అరుదైన పురస్కారం

శీరామగిరి గ్రామస్తుల అభినందనలు



నవతెలంగాణ-నెల్లికుదురు

మండల పరిధి శ్రీరామగిరి గ్రామానికి చెందిన ప్రముఖ రాష్ట్రస్థాయి డప్పు కళాకారుడు పెరుమాండ్ల బాబు(డప్పు బాబు) జాతీయస్థాయి గౌతమి నంది మయూర పురస్కారం-2024 'బంగారు నంది' అవార్డును అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో గౌతమేశ్వర గో సంరక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగిన బంగారు నంది పురస్కార సభలో విశ్వవిఖ్యాత ఎస్వీఆర్ వెంకటేష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. డప్పు బాబు ప్రముఖ కళాకారుడు, దివంగత సాయి చందు టీంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంతో పాటు గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. సాయి చందుకు ప్రధాన అనుచరుడిగా కూడా డప్పు కొట్టి ఎన్నో వేదికలను పంచడమే కాకుండా తన ప్రతిభ కనబరిచారు. బాబు ప్రస్తుతం మేడ్చల్ జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి సంస్థలో పనిచేస్తున్నాడు. కడు పేదరికంలో జన్మించిన బాబు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం తోపాటు అవార్డు తీసుకోవడం పట్ల సొంత గ్రామం శ్రీరామగిరి గ్రామస్తులు సోమవారం హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

గుంతల రోడ్డు... మరమ్మతులు కరువు !



నవతెలంగాణ-గార్ల

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం లోని బుద్ధారం గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గం పెద్ద పెద్ద గుంతలు, బురదమయంతో అస్తవ్యస్తంగా దర్శనమిస్తోంది. డోర్నకల్ ప్రధాన రోడ్డు మార్గం నుండి సుమారు 2కిలోమీటర్ల మేర కంకర తేలి ప్రమాదకరంగా మారింది. రోడ్డు గుంతల మయం కావడంతో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు బురద నీరు చేరి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని సమీప గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ రోడ్డు మార్గం గుండా బుద్దారం, బుద్దారం తండా, నర్సయ్యనగర్ కాలనీ, గండితండాతో పాటు డోర్నకల్ బైపాస్ రోడ్డు మార్గానికి ప్రజలు నిరంతరం రాకపోకలు సాగిస్తుంటారు. ఈ ప్రాంతంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేప పడుతుండటంతో రోడ్డుపై భారీ వాహనాలు తిరిగి సుమారు మోకాళ్ళ లోతు వరకు గుంతలు ఏర్పడ్డాయని రోడ్డుపై రాకపోకలు సాగించే వారు రాత్రి, పగలు నరకయాతన అనుభవిస్తున్నామని పలువురు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాఠశాల కు,కళాశాల లకు వెళ్ళే విద్యార్థులు రోడ్డు పై ప్రమాదకరంగా ఉన్న గుంటల వలన సైకిల్ పై వెళ్తూ జారీ పడిన సంఘటనలు, ద్విచక్ర వాహనదారులు రోడ్డు పై జారీ పడిన ఘటనలు ఉన్నాయని వాపోయారు. గుంతలు, బురదలతో ప్రమాదకరంగా ఉన్న రోడ్డుకు యుద్ధ ప్రాతిపాదికన మరమ్మతులు చేపట్టి ఈ ప్రాంత ప్రజల రహదారి కష్టాలు తీర్చాలని ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు కోరుతున్నారు.

మానుకోటలో 16611మంది రైతులకు...

రుణమాఫీ రూ.178,39,509 కోట్లు

కలెక్టర్ అద్విత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ప్రకటించిన రెండో విడత రూ.1,50,000 లోపు రైతుల రుణమాఫీని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రారంభించారు. మంగళవారం రైతు రుణ మాఫీ రెండవ విడత (రూ.లక్ష నుండి రూ.లక్ష 50వేలు) కార్యక్రమం వర్చువల్ విధానం ద్వారా ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తదితరులు కలిసి హైదరాబాద్ నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరం నుండి అదనపు కలెక్టర్ డేవిడ్, సంబంధిత వ్యవసాయ, సహకారశాఖ, బ్యాంకు అధికారులు,



రైతు ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత కార్యక్రమం ద్వారా జిల్లాలోని 18 మండలాల 16611మంది రైతు కుటుంబాలకు రూ.178కోట్ల 39లక్షల509వేలు మంజూరు అయ్యాయని తెలిపారు. లక్ష నుండి లక్ష యాభై వేల రూపాయల లోపు రుణాలు ఉన్న రైతులకు ఈ రుణమాఫీ వర్తిస్తుందన్నారు. నేరుగా రైతుల ఖాతాలలో జమ అయ్యేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని బ్యాంకర్లు, వ్యవసాయ సహకారశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు నరసింహారావు, అలివేలు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడు, వివిధ సొసైటీల ఛైర్మెన్లు తదితరులు పాల్గొన్నారు,

రుణమాఫీ ప్రసారాన్ని వీక్షించిన రైతులు

బయ్యారం : మండలంలోని కొత్తపేట, గంధంపల్లి గ్రామ రైతు వేదికలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ 2024 రెండవ విడత రూ.1,50,000 నిధులు విడుదల కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్‌నాయక్, నాయకులు రామ్మూర్తి, వెంకటరామయ్య, చల్లా సురేష్, రాంబాబు, బానోతు రాజు, శంకర్, పంతులు, అధికారులు ఏఈఓ పూజిత, రైతులు దొండేటి కోటేశ్వరావు, ఎర్రన్న, ఎట్టి పాపయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌కు తరలిన ఆశా వర్కర్లు

నవతెలంగాణ-గార్ల

గ్రామాలలో క్షేత్రస్థాయిలో ప్రజలు అరోగ్య సంరక్షణకు నిరంతరం పని చేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆశాలకు కనీస వేతనం అమలు చేయాలని ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళవారం తలపెట్టిన చలో హైదరాబాద్‌కు మండలంలోని ఆశ కార్యకర్తలు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆశాలకు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, సౌకర్యం తదితరవి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు తరలిన వారిలో రమణ, రాములమ్మ తదితరులు ఉన్నారు.

ఇద్దరికి 20ఏండ్ల కఠిన కారాగారా శిక్ష

జిల్లా జడ్జి పి చంద్రశేఖర ప్రసాద్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పోలిస్‌స్టేషన్ ఎస్సీ/బీసీ కాలనీ రోడ్డు పై అప్పటి ఎస్ఐ భద్రునాయక్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీ నిర్వహించారు. లింగాల రోడ్డు నుండి వస్తున్న ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ నిర్వహిస్తుండగా ట్రాక్టర్ డ్రైవర్, అతని పక్కన కూర్చున్న వ్యక్తి పారిపోయేందుకు ప్రయత్నించగా వెంబడించి పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను తనిఖీ చేయగా వెనుక భాగంలో సుమారు రూ.30లక్షల విలువైన 150గంజాయి ప్యాకెట్స్(300 కేజీలు) లభించాయి. ఈ ఘటనలో నిందితులు బానోత్ కిరణ్‌కుమార్ బదావత్ సూర్య ఉన్నారు. వారికి మహబూబాబాద్ జిల్లా జెడ్జి పి చంద్రశేఖర ప్రసాద్ 20 ఏండ్ల కఠిన కారాగారా శిక్ష, ఒక్కొక్కరికి రూ.2లక్షల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు ఇచ్చారు. అనంతరం అధికారులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్‌ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.

'జీపీ సిబ్బందికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి'

గ్రామపంచాయతీ సిబ్బంది సంఘం

నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రామపంచాయతీకి సంబంధం లేకుండా నేరుగా ఎకౌంట్‌లోకి జమ చేయాలని గ్రామ పంచాయితీ సిబ్బంది సంఘం మండల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మారబోయిన శ్రీనివాస్ బోల్లం ఎల్లయ్య డిమాండ్ చేశారు. హైదరాబాద్ లోని ఇందిరా పార్కులో నిర్వహించిన సభకు మండల కేంద్రం నుంచి వివిధ గ్రామాలకు సంబంధించిన సిబ్బంది మంగళవారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొన్నేండ్లుగా గ్రామంలో చెత్తాచెదారం తీస్తూ గ్రామంలోని అనేక రకాలైన సేవలను చేస్తూ చాలీచాలని వేతనాలతో ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. కుటుంబ పోషణ కూడా భారంగా



మారుతోందని అన్నారు. తమకు కనీస వేతనం రూ.26వేలు ఎకౌంట్లోకి వేసి ఇన్సూరెన్స్‌ను రూ.10 లక్షల వరకు కేటాయించాలని అన్నారు. తమకు ప్రభుత్వం హెల్త్ కార్డులు కూడా మంజూరు చేయాలని కోరారు. తమ సమస్యను పరిష్కరించేందుకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వెళ్తుంటే వెళ్లకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమను గుర్తించి న్యాయం చేయాలని కోరారు. జీపీ సిబ్బంది ఎస్కె చాంద్ పాషా, చంద్రారెడ్డి, వెంకన్న రామకోటి, హెచ్ వెంకన్న, డి వీరస్వామి, జి యాకయ్య, బెజ్జం కృష్ణ, వెల్తూరి కృష్ణ, జి రవి, హెచ్ ముత్తమ్మ, హెచ్ విజయ తదితరులు పాల్గొన్నారు

గార్ల : గ్రామ పంచాయ లలో వెట్టిచాకిరీ చేస్తూ పంచాయతీల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్వర్యంలో చలో హైదరాబాద్‌కు ధర్నా నిమిత్తం కార్మికులు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇన్సూరెన్స్, ప్రమాద భీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హైదరాబాదు తరలిన వారిలో యూనియన్ నాయకులు, కార్మికులు పిదాస్, శ్రీను, జి కిషన్, వీరాస్వామి తదితరులు ఉన్నారు.

ఉదయశ్రీ మండల సమైక్య 11వ వార్షిక మహాసభ



నవతెలంగాణ-గూడూరు

వేసవి మండల సమైక్య 11వ వార్షిక మహాసభ సమావేశం మండల కేంద్రంలోని ఉదయశ్రీ మండల సమైక్య కార్యాలయంలో అధ్యక్షురాలు జోగ కౌసల్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వార్షిక సంవత్సరంలో జరిగిన లావాదేవీల గురించి వివరించారు. ఈ వార్షిక ఆర్థిక సంవత్సరంలో రూ.3లక్షల60వేల లాభాల్లో ఉదయశ్రీ మండల సమీక్ష ఉందని ఏపీఎం రవీందర్ తెలిపారు. మండల పరిషత్ అధికారి వీరస్వామి, డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ చైతన్య హాజరై మాట్లాడారు. మహిళలు సామాజిక కార్యక్రమాలు చైతన్య కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. మహిళా సంఘాలకు డీసీసీబీ బ్యాంకు కూడా రూ.20 లక్షల వరకు రుణాలు అందిస్తుందని అన్నారు. సకాలంలో చెల్లిస్తే సంఘాలు అభివృద్ధిలో ముందుకు వెళ్తాయని డీసీసీబీ బ్యాంకు మేనేజర్ చైతన్య అన్నారు. ఈ సందర్భంగా చైతన్యను ఉదయశ్రీ మండల సమైక్య కార్యవర్గం సన్మానించింది. ఈ సమావేశంలో ఉదయశ్రీ మండల సమైక్య పాలకవర్గం ఉపాధ్యక్షులు బొడ్డు సుగుణమ్మ, కార్యదర్శి మన్నెం సౌజన్య, కోశాధికారి వాసం రేణుక, సహాయ కార్యదర్శి లింగాల మమత, వివిధ గ్రామాల వివోల అధ్యక్ష కార్యదర్శులు, మండల సమైక్య సీసీలు, సీఏలు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

కోర్టుకు హాజరైన వామపక్ష నేతలు, గిరిజన రైతులు



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష నేతలు అన్ని వర్గాల ప్రజలు వివిధ పార్టీల నేతలపై ఉద్యమకారులపై నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని వామపక్షనేతలు సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ డిమాండ్ చేశారు. సాలార్‌తండా గిరిజన రైతుల కోసం పోరాట కేసులో భాగంగా మంగళవారం జిల్లా కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అక్రమ కేసులకు బలై కోర్టుల చుట్టూ పోలిస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులపై గత 10 ఏండ్ల లో పెట్టిన అక్రమ కేసులన్నీ ఎత్తివేస్తూ వెంటనే జీవో జారీ చేయాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యంగా మహబూబాద్ జిల్లాలో వేలాదిమంది ఉద్యమ కారులపై కేసులు ఉన్నాయన్నారు. చాలామంది జైళ్ళ పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కేసులు ఎత్తివేయాలని కోరారు. పోరాట ఫలితంగా సాలార్ తండా రైతులకు ఎకరాకు ఇరవై ఒక్క లక్షల నష్టపరిహారం వచ్చిందన్నారు ఇంకా కొంతమంది గిరిజన రైతులకు నష్టపరిహారం అందలేదని వాటిని వెంటనే కొత్తగా వచ్చిన ప్రభుత్వం అందించి అక్రమ కేసులను ఎత్తివేస్తూ అసెంబ్లీ సమావేశాల్లో చట్టం చేయాలని అన్నారు. కేసులో హాజరైన వారిలో రేషపల్లి నవీన్ శివాజీ, భాస్కర్ బాలు సురేందర్ వెంకన్న మంగ్యా జ్యోతి అమ్ము హసిలి బుజ్జి అనూష, పురా ఉన్నారు.

'మహిళలు ఆర్థికంగా ఎదగాలి'



నవతెలంగాణ- దంతాలపల్లి

మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదిగి మహిళా శక్తిని నిరూపించాలని అడిషనల్ డీఆర్‌డీఓ జయశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో స్వయంకృషి మండల సమైక్య అధ్యక్షురాలు అంకం లావణ్య అధ్యక్షతన నిర్వహించిన 8వ మహాసభ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామంలో నిరుపేద కుటుంబాల మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న మహిళా శక్తి సంక్షేమ పథకాలు, బ్యాంకు లింకేజీ రుణాలు, శ్రీనిధి, సిఐఎఫ్, ఎంటర్ప్రైజెస్, మహిళాభివద్ధి సంక్షేమ పథకాల అంశాలపై మంగళవారం మహిళలకు అవగాహన కల్పించారు. సంవత్సరంలో జరిగిన ఆర్థిక లావాదేవీల నివేదికను కార్యదర్శి ఆర్ సౌజన్య చదివి వినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సంఘాల సభ్యులు నెలవారి సమావేశాలు నిర్వహించి, పొదుపు చేస్తూ బ్యాంకు లింకేజీ, శ్రీనిధి ఆయా రుణాల ద్వారా జీవనోపాధులను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఐబీ డీపీఎం గడ్డం శ్రీనివాస్, శ్రీనిధి ఆర్ఎం మధుసూదన్, ఏపీఎం దివాకర్ రాయి, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ డి వేంకన్న, జి రామనమ్మ బి వెంకన్న, అకౌంటెంట్ లింగయ్యా, కంప్యూటర్ ఆపరేటర్ బానోతు రమేష్, 30 గ్రామ సంఘాల అధ్యక్షురాలు, కార్యదర్శులు మహిళా సభ్యులు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు చిల్ల నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

'ఇచ్చిన హామీల అమలుకు ఆందోళనలు'

సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపందా

నవతెలంగాణ-మహబూబాబాద్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై చేపట్టే దశల వారి ఆందోళనలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపందా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం మహ బూబాబాద్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రుణమాఫీని అమలు చేయడంలో అనేక లోపాలు జరుగుతున్నా సరి చేయడం లేదన్నారు. నేడు చేసిన రెండో విడత రుణమాఫీలో సైతం వేల మంది అర్హులైన రైతులకు లిస్టులో పేర్లు రాలేదని అన్నారు. ప్రతి ఇంటికి రేషన్ కార్డు ఇస్తామని చెప్పిన మాట బుట్ట దాఖలు అయిం దని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మాణానికి రూ.5లక్షల ప్రభుత్వ సహాయం చేస్తానన్న హామీ ఊసెత్తడం లేద న్నారు. వివిధ ప్రభుత్వ శాఖలను ఖాళీలను భర్తీ చేయడానికి ఉద్యోగ అవకా శాలు కల్పిస్తామన్న హామీలు ఆచరణ రూపం దాల్చడం లేదని అన్నారు. రాష్ట్రం లో ఉన్న లక్ష లాదిమంది కార్మికులకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంధా) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు1న మండల కేంద్రా లలో, ఆగస్టు 8న జిల్లా కలెక్టరేట్ల ముట్టడి,ఆగస్టు 21న చలో హైదరాబాద్ నిర్వ హిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిల్లా కంటి సూర్యం, కందాల రంగయ్య యాదయ్య, భాస్కర్, యాకయ్య పాల్గొన్నారు.

ఆగస్టు -1న కలెక్టర్ కార్యాలయానికి హుస్సేన్ నాయక్ రాక..

బీజేపీ మండల అధ్యక్షులు దేవరాజుగౌడ్



నవతెలంగాణ-ఇనుగుర్తి

ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్‌నాయక్ గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం వచ్చే నెల ఆగస్టు 1న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షులు పంజాల దేవరా జుగౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. మండ లంలోని గిరిజనులకు ఏ సమస్యలు ఉన్నప్పటికీ సంబంధిత ఆధారాలతో కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి హుస్సేన్‌నాయక్‌ను సంప్రదించాలని కోరారు. సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తారని చెప్పారు.

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా బి రంజిత్‌గౌడ్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన బాలగాని రంజిత్‌గౌడ్‌ను బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు వద్ది భవాని ప్రసాద్ తెలిపార. మంగళవారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించి కమిటీని ఎన్నికున్నారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా బలగాని రంజిత్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రంజిత్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు వైవి రావు, జిల్లా మండల నాయకులు వెలుకూచి నాగయ్య శాస్త్రి, సురేందర్ రెడ్డి, దోస యాకయ్యతోపాటు ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

గార్లగడ్డ తండాలో కార్డెన్ సెర్చ్..

గుడుంబా పానకం, సారాయి ధ్వంసం..



నవతెలంగాణ -నర్సంపేట

మండలంలోని రాజుపేట శివారు గార్లగడ్డ తండాలో పోలీసులు కార్డెన్ సెర్చ్ చేశారు. మంగళవారం ఏసీపీ కిరణ్ కుమార్ నేతృత్వంలో ఇండ్లలో తనిఖీలు చేపట్టి 800 లీటర్ల గుడుంబా పానకం, 15 లీటర్ల గుడుంబా, నెంబర్ ప్లేట్ లేని 15 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. తండవాసులతో సమావేశం నిర్వహించారు. సైబర్ క్రైమ్, నార్కోటిక్ గంజాయి, ట్రాఫికింగ్. డయల్ 100, 1930 సైబర్ క్రైమ్ , కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టాలను ఉల్లంఘించినట్లుయితే శిక్ష పడుతుందన్నారు. నర్సంపేట సీఐ, దుగ్గొండి సీఐ, ఎక్సైస్ సీఐ, దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా జీపీ బిల్డింగ్ నిర్మాణ పనులు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని కొంకపాకలో అస్తవ్యస్తంగా జీపీ బిల్డింగ్ నిర్మాణ పనులను సంబంధిత కాంట్రాక్టర్ నిర్వహిస్తున్నాడు. ఎస్టిమేషన్‌లో ఉన్నట్లు కాకుండా కాంట్రాక్టర్ తన ఇష్టారాజ్యంగా పనులు నిర్వహిస్తు న్నాడని స్థానికులు ఆరోపి స్తున్నారు. బేస్‌మెంట్ లెవల్‌లో నిర్మాణం ఇలా ఉంటే బిల్డింగ్ పూర్తయ్యే వరకు ఇంకా ఎలా ఉండాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిర్మాణ సమయంలో పర్యవేక్షణలో ఉండాల్సిన ఆఫీసర్లు ఎవరూ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టా రాజ్యాంగ పనులు నిర్వహిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పాత బిల్డింగ్‌కు సంబంధించి బేస్‌మెంట్‌రాళ్లు తీసి నిర్మాణానికి అదే వాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు లేకుండా నిర్మాణ పనులు నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు నిర్మాణ సమయంలో పర్యవేక్షణ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా చిన్నపాక శ్రీకాంత్

నవతెలంగాణ-పర్వతగిరి



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చిన్నపాక శ్రీకాంత్ అన్నారు. మండల పరిధిలోని కల్లెడలో మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన చిన్నపాక శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ కల్లెడ గ్రామ అభివృద్ధిలో అంబేద్కర్ యువజన సంఘం కృషి ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అంబేద్కర్ యువజన సంఘం అభివృద్ధికి, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని, అందుకు గ్రామ ప్రజల, సంఘ సభ్యుల సహకారం అందించాలని కోరారు. సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వ్యవస్థాపక కమిటీకి, ప్రస్తుత అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులుగా అధ్యక్షులుగా చిన్నపాక శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా నక్క రాజు, కార్యదర్శి బుర్కి రవికుమార్, కోశాధికారి యాసరపు సురేశ్, దాసరి రాజు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ పెద్దలు అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉషా భాస్కర్ కు ఎంపవర్‌మెంట్ ఎక్సలెన్సీ అవార్డు ప్రధానం



నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం దేశా యిపేటకు చెందిన సేవా స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి అయిత ఉషా భాస్కర్ బికాన్ అఫ్ ఎంప వర్‌మెంట్ ఎక్సలెన్స్ అవార్డు - 2024 అందుకున్నారు. ఈసందర్భంగా ఉషా భాస్కర్ మాట్లాడుతూ మంగళవారం హనుమకొండ లోని అసుంత భవన్ లో ఎఫ్ ఎంఎం సాంఘిక సంస్థ వారు మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాలల రక్షణ, మహిళా సాధికారత కోసం కృషి చేసినందుకు తనకు అవార్డును ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వరంగల్ అడిషనల్ డీసీపీ, నోడల్ ఆఫీసర్ ఎన్.రవి ఏసీపీ డేవిడ్ రాజు, జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివ రావు, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ అనిల్ చందర్ రావు, ఎఫ్ ఎమ్ ఎమ్ డైరెక్టర్ సహాయ, నిర్వాహకులు ఎర్ర శ్రీకాంత్, దీప, కరుణ, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల ముందస్తు అరెస్ట్..


నవతెలంగాణ- నెక్కొండ

గ్రామపంచాయతీ యూనియన్ నెక్కొండ మండల అధ్యక్షులు భూక్యా నరేష్ ను ముందస్తు అరెస్టు చేశారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ తమ హక్కుల కోసం పోరాడేందుకు వెళుతున్న క్రమంలో ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని ఖండిస్తున్నట్లు భూక్యా నరేష్ చెప్పారు

తపాలా శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

సహాయ సూపరింటెండెంట్ వరప్రసాద్

నవతెలంగాణ-కాశిబుగ్గ



తపాలా శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ తపాల పొదుపు పథకాలను, సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని తపాల శాఖ వరంగల్ దక్షిణ సహాయ సూపరింటెండెంట్ వరప్రసాద్ కోరారు. గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని కొత్తపేటలో మంగళవారం స్థానిక పోస్టుమాస్టర్ మోహన్ అధ్యక్షతన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం లో బాల బాలికలకు, వృద్ధులకు, ఉద్యోగులకు, గ్రామీణ ప్రజలకు, తపాలా శాఖలో ఉన్నా సుకన్య సమృద్ధి యోజన, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కిమ్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, ఎల్ఐసి, తదితర పథకాల ఉపయోగాలను ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం దిలీప్ నాయక్, రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత రుణమాఫీపై హర్షం

నవతెలంగాణ-కాశిబుగ్గ

రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంగళవారం రెండో విడత రుణమాఫీ నగదు బదిలీ చేయడంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షన్నర లోపు బకాయిలు ఉన్న సుమారు 7లక్షల మంది రైతులకు మంగళవారం రూ. 6,500 కోట్లు విడుదల చేయడం రైతులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. వ్యవసాయ రంగాన్ని అన్ని విధాల ఆదుకునేందుకే ఇటీవల ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్లో వ్యవసాయ రంగానికి రూ.2.91.191కోట్లు కేటాయించగా అందులో వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ. 72,659 కోట్లు కేటాయించడం వ్యవసాయ రంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో తెలుస్తుందన్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులకు అరుణాకర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

రైల్వే గుడ్ న్యూస్.. క్యూఆర్ కోడ్‌తో రైల్వే టిక్కెట్లు..

నవతెలంగాణ-హసన్‌పర్తి





రైల్వే శాఖ రైలు ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. రైలులో ప్రయాణించే ప్రయాణికులకు ఇక నుండి క్యూఆర్ కోడ్‌తో రైల్వే టిక్కెట్లు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. డిజిటల్ ఇండియాలో భాగంగా ప్రయాణికులకు సాధారణ టిక్కెట్ల చెల్లింపు కోసం క్యూఆర్ కోడ్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలిపింది. ఈ క్యూఆర్ కోడ్‌తో టికెట్ కౌంటర్‌లో ఉద్యోగి నగదు లెక్కించేందుకు పట్టే సమయం కూడా ఆదా అవుతుంది. డిజిటల్ చెల్లింపుల ద్వారా ప్రజలు తక్కువ సమయంలో టిక్కెట్లను పొందుతారని రైల్వే శాఖ స్పష్టం చేసింది. ఇప్పటికే దేశంలోని అనేక రైల్వే స్టేషన్లలో ఈ సేవ ప్రారంభమైనట్లు రైల్వే శాఖ పేర్కొంది.

వైద్య సేవల్లో భేష్ .. కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం..







ఉత్తమ వైద్య సేవలకు అవార్డు

అందుబాటులో అన్ని రకాల వైద్య పరీక్షలు

నవతెలంగాణ -తాడ్వాయి

పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభు త్వం కషి చేస్తున్నది. ప్రభుత్వ దవాఖానల్లో అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నది. వైద్యులు, సిబ్బంది నియామకంతోపాటు అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నది. దీంతో ప్రభుత్వ దవాఖానల సేవలను వినియోగి ంచుకునేందుకు ప్రజలు మొగ్గు చూపుతున్నారు. కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల పరిధిలోని 7 గ్రామ పంచాయతీల ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్నది. నిత్యం ఇక్కడకు 100 మంది వరకు పలు రకాల ఆరోగ్య సమస్యలతో వచ్చి పరీక్షలు చేయించుకుంటున్నారు. అవసరం ఉన్న వారి రక్త నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపిస్తున్నారు. రిపోర్టు ఆధారంగా వారికి సరైన చికిత్సలు అందిస్తున్నారు. అత్యవసర వైద్యం అవసరం ఉన్న వారిని ములుగు, వరంగల్ ఎంజీఎం తదితర పట్టణాల్లోని దవాఖానలకు రిఫర్ చేస్తున్నారు.

అందుబాటులో 102 వాహనం..

కాటాపూర్ ప్రభుత్వ దవాఖానలో నెలకు నాలుగు సార్లు గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నారు. వారిని ఇంటి నుంచి 102 అమ్మ ఒడి వాహనంలో ప్రభుత్వ దవాఖానకు తీసుకువచ్చి పరీక్షల అనంతరం ఇంటికి సురక్షితంగా చేరుస్తున్నారు. దీంతో వారికి ఆర్థిక భారం తగ్గడంతో పాటు ఎలాంటి వ్యయ ప్రయాసాలు లేకుండా పోయాయి. ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యంపై వారు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

టీబీ, ఫైలేరియా రోగులకు..


టీబీ, లెప్రసీ, ఫైలేరియా రోగులకు కూడా ఇక్కడ ప్రత్యేక చికిత్సలు చేస్తున్నారు. తెమడ తదితర శాంపిళ్లను సేకరిస్తున్నారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం సరఫరా చేసే ఉచిత మందులతోపాటు దాతల సహకారంతో పోషకాహారాన్ని అందజేస్తున్నారు.

ఉత్తమ సేవలకు అవార్డు..

కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సింగిల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేముల రంజిత్, సూపర్‌వైజర్ సమ్మయ్య, ఫార్మసిస్ట్ స్టాఫ్ నర్స్ ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల వారు ఉన్నారు. సమయపాలన పాటిస్తూ మెరుగైన సేవలతో నిరుపేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రతిరోజు 100 నుంచి 120 మంది ఔట్ పేషెంట్లు వస్తున్నారు. వారందరికీ మెరుగైన వైద్యం అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ములుగు జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖలో వివిధ ఆరోగ్య కార్యక్రమాలను మొదటి స్థానంలో కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నందున, ఉత్తమ సేవలు అందించినందుకు డాక్టర్స్ డే సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య లు సన్మానించి, అవార్డు అందజేసి, ప్రశంసా పత్రం అందజేశారు. కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేముల రంజిత్‌ను సన్మానించినందుకు ప్రశంసా పొందినందుకు, ములుగు జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ప్రశంసించారు.

ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి

ఎఫ్ఐఆర్‌లను నిష్పక్షపాతంగా నమోదు చేయాలి
డయల్ 100 కాల్స్ కు సత్వరమే స్పందించాలి
గంజాయి సరఫరా ను అడ్డుకోవాలి..
వాహన తనిఖీలను మరింతగా పెంచాలి
వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ డాక్టర్ శబరిష్



నవతెలంగాణ-ములుగు

వెంకటాపూర్ పోలీస్‌స్టేషన్ ను జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా స్టేషన్‌లోకి రికార్డ్స్ ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకుని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రశీదు అందించాలని ఎఫ్ఐఆర్ ను నిష్పక్షపాతంగా నమోదు చేయాలని, రిసెప్షన్ డ్యూటీస్ లో ఫిర్యాదుదారుని పట్ల మర్యాదగా ప్రవర్తించాలని పోలీస్ స్టేషన్ వస్తే న్యాయం చేకూరుతుందనే విధంగా పని చేయాలని తెలిపారు. నేర పరిశోధనలో ఇన్వెం ్టిగేటివ్ అధికారి సాక్ష్యాధారాలను సేకరించడంలో నైపుణ్యంగా వ్యవహరించాలని, వీపీఓ (గ్రామ పోలీసు అధికారి) గ్రామంలో గల ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు స్టేషన్ హౌస్ అధికారికి తెలియచేయాలని, భాధిత వ్యక్తులు ఫిర్యాదు నిమిత్తం పోలీస్ స్టేషన్ వస్తే వారి సమస్యను విని వారికి న్యాయం చేస్తామనే నమ్మకం కలిగేలా ప్రవర్తించాలని ఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో గల నమోదు కాబడని, వదిలివేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని పోలీస్ ఉద్యోగం అనేది భాద్యతతో కూడుకున్నదని క్రమశిక్షనతో ఉద్యోగం చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ ములుగు రవీందర్, సీఐ ములుగు శంకర్, ఎస్సై వెంకటాపూర్ సతీష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. ఉచిత మెగా వైద్య శిబిరం..



ప్రారంభించిన ఎస్సై సూరి ధనసరి సూర్యకు ప్రజల కృతజ్ఞతలు

నవతెలంగాణ-మంగపేట:

రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి వర్యులు దనసరి అనసూయ కుమారుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రెటరీ ధనసరి సూర్య ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని రమణక్కపేట గ్రామంలో సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్యులు శ్రీకాంత్ రెడ్డి, యమున, అన్వేష్‌లతో ఏర్పాటు ఏర్పాటు చేసిన ఈవైద్య శిబిరాన్ని స్థానిక ఎస్సై టివిఆర్ సూరి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కాగా రమణక్కపేట చుట్టూ ప్రక్కల గ్రామాలైన రాజుపేట, సంఘంపల్లి, బ్రహ్మనపల్లి, గ్రామాల నుండి సుమారు 300 మందికి పైగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఈమెగా వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు పొందినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వళ్లిపల్లి శివప్రసాద్ తెలిపాడు. సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈవైద్య శిబిరంలో వేల రూపాయల విలువ చేసే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వంటి జ్వర పరీక్షలను ఉచితంగా చేయడమే గాక ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు ఆయన వెల్లడించాడు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓసారి రమనక్కపేట గ్రామానికి విచ్చేసిన సూర్యను గ్రామంలో జ్వరాలు విపరీతంగా వున్నాయని మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేయిస్తే బాగుంటుందని గ్రామ ప్రజలతో కలసి సింగిల్ విండో డైరెక్టర్ బాలకృష్ణ కోరగా ఆ విషయాన్ని మరచిపోకుండా గుర్తుంచుకుని పేద ప్రజల కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సూర్యకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. తల్లి సీతక్క లాగే తమకు అండగా వుంటాడని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇస్సార్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంకటి సాంబశివరావు సింగిల్ విండో డైరెక్టర్ గంట సునీత రామారావు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇందారపు లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షుడు జంగం భానుచందర్, ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి ముకుందం, బాడిషా ఆదినారాయణ, సీనియర్ నాయకులు పయ్యావుల బాబురావు, ఎడ్ల నరేష్, మద్దెల ప్రవీణ్, మూగల చంటి, కర్రీ ప్రేమ్‌కుమార్, బేత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కృతజ్ఞత సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ములుగు

ఆగుష్టు 2 న హైదరాబాద్ లో జరిగే ముఖ్యమంత్రి కృతజ్ఞతసభను విజయవంతం చేయడానికి జిల్లా లో ఇటీవల పదోన్నతి పొందిన తెలుగు హిందీ భాషో పాధ్యాయులందరు స్వచ్ఛందంగా కదలి రావాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం (ఆర్‌యూపీపీటీఎస్)ములుగు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పబ్బు వెంకటేశ్వర్లు, జట్టి సుభాష్ మంగళవారం పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలక్రితం ఆనాటి ప్రభుత్వం "రీ గ్రూపుంగ్ స్కేల్ "తో ఉన్నత పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయుల వేతనంలో ఐదు ఇంక్రిమెంట్లను తగ్గించి, ప్రాథమిక పాఠశాల ల్లో బోధిస్తున్న ఉపాధ్యాయుల వేతనంతో సమాన వేతనం చేసిందని నాటినుండి నేటి వరకు తక్కువ వేతనానికి ఉన్నత పాఠశాల లో పనిచేస్తూ శ్రమదోపిడికి, అనేక అవమానాలకు, వెక్కిరింతలకు, గురైతున్న భాషో పాధ్యాయుల శ్రమను గుర్తించి, మనకు పదోన్నతి కల్పించి మన హోదాను పెంచిన ముఖ్యమంత్రి కృతజ్ఞత సభను విజయవంతం చేయడానికి అందరు స్వచ్ఛంద గా రావాలని పబ్బు వెంకటేశ్వర్లు అన్నారు. ముఖ్యమంత్రి పండిట్ల పదోన్నతులు పండితులకే అని ఎన్నికల మ్యానిఫెస్టో లో పెట్టి తన మాటను నిలుపుకున్నారని, మనకు పదోన్నతులు కల్పించిన ముఖ్యమంత్రి కృతజ్ఞత సభకు వెళ్ళి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజే సుకుందామని, కావున జిల్లాలో ఉన్న తొంబై ఆరు మంది భాషో పాధ్యాయులు తప్పకుండా హాజరు కావాలని జట్టి సుభాష్ కోరారు.

బోధనేతర సిబ్బంది పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం..

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న నైట్ వాచ్ మెన్, స్వీపర్,హెడ్ కుక్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని కేజీబీవి స్పెషల్ ఆఫీసర్ నజియా సల్మా కోరారు. దరఖాస్తు చేసుకునే మహిళలు పర్వతగిరి మండలానికి చెందిన వారై వయసు 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్యలో ఉండాలని తెలిపారు. పోస్టులకు అప్లై చేసుకునే మహిళలు 10వ తరగతి పాసై ఉండాలని, స్వీపర్ పోస్టు కు అప్లై చేసుకునే మహిళలు ఏడవ తరగతి పాస్ అయి ఉండవలెనని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంబంధిత పత్రాలతో తేదీ 31 నుండి వచ్చే నెల 4 వరకు ఉదయం 10:00 నుండి సాయంత్రం 4.00 గంటల లోపు కేజీబీవీ పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కొరకు మొబైల్‌నెంబర్‌లో 7680946704 సంప్రదించాలని సూచించారు.

కౌశిక్ రెడ్డి రాజీనామా చేయాలి

కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి కత్తెరపల్లి భాస్కర్

నవతెలంగాణ-ములుగు



తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా సీతక్క పై అవా కులు చివాకులు పేలిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెంటనే సీతక్కకి బహిరంగ క్షమా పణ చెబుతూ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయా లని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి కత్తెరపల్లి భాస్కర్ డిమాండ్ చేశారు. ములుగు లో మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అసెంబ్లీలో సభా మర్యాద లేకుండా ప్రవర్తించడం అతని మానసిక స్థితి బాగు లేదనడానికి నిదర్శనమని అతనిని అసెంబ్లీకి కాకుండా పిచ్చాసుపత్రికి పంపడం మంచిదన్నారు. సీతక్క గురించి అమర్యాదగా మాట్లాడిన కౌశిక్ రెడ్డి నీకు ఆమె గురించి తెలియాలంటే నీ జీవితకాలం కూడా సరిపోదని ఇప్పటికైనా మంత్రి సీతక్క గురించి తెలుసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనియెడలో తెలంగాణ ప్రజలు నిన్ను క్షమించరన్నారు. ఈ కార్యక్రమం లో ఆరే విజేందర్, నర్సాపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్, జన్ను రవి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అండ్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు , కంబాల రవి ఫిషరీస్ జిల్లా చైర్మన్, బోడ రఘు, ఎస్సీ సెల్ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్, ధరావత్ సారయ్య, పత్తిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ ఎంపీడీవో వీరేశం పదవీ విరమణ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కక్కెర్ల వీరేష్ మంగళవారం పదవీ విరమణ జరిగింది. ఈనెల జూలై 1న నెక్కొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వీరేశం నేడు మంగళవారం పదవీ విరమణ చేశారు. మండల పరిషత్ సూపరింటెండెంట్ దయాకర్, సీనియర్ అసిస్టెంట్ ఐలయ్య జూనియర్ అసిస్టెంట్ అనురాధ, టైపిస్ట్, నెక్కొండ గ్రామపంచాయతీ కార్యదర్శి సదానంద, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆపరేటర్లు ఎంపీడీవోను శాలువాలు మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.







కౌశిక్ రెడ్డి మంత్రి సీతక్కకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-ములుగు

కౌశిక్ రెడ్డి నీ అహంకారపు మాటలు తగ్గించి గిరిజన ఆదివాసి మహిళా మంత్రి సీతక్క కు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు, ఆదివాసీ సేవా సమితి అధ్యక్షుడు వజ్జ రాజు, ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంకిడి రవి, ప్రధాన కార్యదర్శి అన్నవరం రవికాంత్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీవు ఖాకీ దుస్తులు ధరించి అసెంబ్లీ కి వెళ్ళినంత మాత్రానా నీవు కార్మిక కర్షక నాయకుడివి కాలేవు. కౌశిక్‌రెడ్డి నీ స్థాయి, సభా మర్యాదలు తెలుసుకొని మాట్లాడు, నిన్ను చూస్తే రాష్ట్ర ప్రజలందరికీ ఒక సామెత గుర్తొస్తుంది "కొత్త బిచ్చగాడి కీ పొద్దు ఎరుగదు" అని, కౌశిక్ రెడ్డి సీతక్క ం నాలెడ్జ్ లేదు అనే స్థాయి నీది కాదన్నారు. సీతక్క నిత్యం ప్రజల మధ్య ఉండి ఏ ఒక్కరికి కష్టం వచ్చినా పార్టీ లతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల కోసం, ప్రజల పక్షాన నిలిచే వ్యక్తి, నీకంటే ముందే సీతక్క ఖాకీ బట్టలు ధరించి కార్మిక, కర్షక, బడుగు బలహీనవర్గాల హక్కులకీ పోరాడి ప్రజా బలంతో మూడు సార్లు గిరిజన ఆదివాసి జాతి నుండి ఎమ్మెల్యేగా గెలిచి ఏడు దశాబ్దాల స్వతంత్ర భారత దేశం లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో తొలి ఆదివాసి మంత్రి గా ఎన్నిక అయినా మా ఆదివాసి తొలి మంత్రి సీతక్క పైన అది కూడా మన దేశం లోనే అత్యంత ప్రజాధరణ కలిగిన ఒక గిరిజన ఆదివాసి నాయకురాలి పైన నా, నీ అహంకరపు అక్కసును అసెంబ్లీ సాక్షి గా నాలెడ్జ్ లేదంటావా కౌశిక్ రెడ్డి నీ బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు రాష్ట్ర ప్రజలందరికి తెలుసన్నారు.. నీవు సభ లో నీ మాట వెనుకకు తీసుకోవడం కాదు బహిరంగ క్షమపణ చెప్పాలని లేదంటే కౌశిక్ రెడ్డి కీ తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

గోవిందరావుపేట:



అసెంబ్లీలో అహంకారంతో మంత్రి సీతక్క పై దురుసుగా మాట్లాడిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజల సమక్షంలో బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఐఎన్‌టీయూసీ ములుగు జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ కార్యకర్తలు అత్యవసరంగా సమావేశమై కౌశిక్ రెడ్డి పై కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి తన వైఖరి మార్చుకోవాలని లేకుంటే ప్రజలే తగిన పాఠం చెబుతారన్నారు. ఒక మహిళ మంత్రిపై దురుసుగా మాట్లాడడం ప్రజానీకం క్షమించరని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం నాయక్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి-అనిల్ యాదవ్, జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్ , కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి జంపాల ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు పాశం మాధవరెడ్డి , మాజీసర్పంచ్ మేకల సుదర్శన్, సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంగపేట:



మంత్రి సీతక్క పై అహంకార పూరిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి డిమాండ్ చేశాడు. మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కిసాన్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు చౌలం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జయరాం రెడ్డి మాట్లాడుతూ పాడి కౌశిక్ నీకున్న అజ్ఞాన బుద్ధితో అసెంబ్లీలో ప్రజాసేవకురాలు దేశంలోనే ఆదర్శ మహిళా మంత్రి అయిన సీతక్క పై మాట్లాడిన ప్రతి మాటకు జవాబు దారిగా వ్యవహరించాల్సి వుంటుందన్నారు. ప్రజా సేవలో తరించే సీతక్క పై ప్రేలిన ప్రేలాపనలు నీ నియోజకవర్గ ప్రజలు చూశారని దాని ఫలితంగా నీ నియోజక వర్గ మహిళలు ప్రజల నుండి చిత్కారం ఎదుర్కొనక తప్పదని మండిపడ్డారు. వెంటనే ప్రెస్ మీట్ పెట్టి సీతక్కకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చెప్పకుంటే తర్వాత పరిణామాలకు భాధ్యత వహించాల్సి వస్తుందని కౌశిక్ రెడ్డిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టబోయిన నర్సింహారావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్ కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హైదయ్ తుల్లా, సింగల్ విండో డైరెక్టర్ నర్రా శ్రీధర్, మండల సీనియర్ నాయకులు, పచ్చ శేషగిరిరావ్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, తాతినేని హరికృష్ణ, వీర్ల రఘునాథ శ్రీను, సంగే కోట, లక్కీ ప్రశాంత్, బడిశా ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
బుధవారం | జులై 31, 2024 | www.navatelangana.com

ప్రమాద కరంగా విద్యుత్ స్తంభాలు..

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి..

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ - పర్వతగిరి



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కదారిగూడెం గ్రామంలో ఎస్సీ కాలనీ లో 3వ వార్డు లో ఒకే ఒక విద్యుత్ పోల్‌కు15 కుటుంబాల వైర్లు కనెక్షన్ ఇవ్వడం వల్ల కొన్ని ఇండ్లకు అంతరాయం కలుగుతుంది. దీంతో విద్యుత్ స్తంభం దూరంగా ఉండడం తో ఒకరి ఇంటి మీద నుంచి ఇంకొకరి వైర్లు పోవడం వల్ల వర్షాకాలం కరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఉంది. ఈ వైర్లు రోడ్డుకు అడ్డంగా ఉండటం వల్ల వచ్చి పోయే వాహనాల తో వైర్లు తగిలి తెగిపోతున్నాయి. అయినాఅధికారులు మాత్రం ఎవరు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చాలా సంవత్సరాల నుండి ఇట్టి సమస్యపై విన్నవించినా, ఎవరికీ చెప్పినా మాకు విద్యుత్ స్తంభాలు ఇవ్వడం లేదని, ఇట్టి సమస్యపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ కాలనీకి 3వ వార్డులో రెండు విద్యుత్ స్తంభాలను మంజూరు ఇవ్వాల్సిందిగా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మా ఊరు రోడ్డు నిర్మాణం ఎప్పుడు చేస్తారు.?

నడకే నరకంగా మారిన రోడ్డు

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని రుద్రగూడెం గ్రామం నుండి చిన్నతండాకు రోడ్డు నిర్మాణం ఎప్పుడు చేస్తారని మంగళవారం గ్రామస్తులు రోడ్డుపైకి వచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. నడక నరకంగా మారిందన్నారు. గత ఏడాది క్రితం కంకర పోసి వదిలేశారు నేటి వరకు ఏ అధికారి, ఏ ప్రజా ప్రతినిధి పట్టించుకోవడంలేదని అన్నారు. రోడ్డుపై చదువుకునే పిల్లలు, వృద్ధులు, కూలి పనికి వెళ్లే వారు నడవడానికి వీలు లేకుండా రోడ్డు మొత్తం బురదమయంగా మారింది. వృద్ధులు, పిల్లలు చేతి కర్ర సహాయంతో నడవవలసిన పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన చెందారు. నడిచే సమయంలో జారిపడి కాళ్ళు విరిగిన సంఘటనలు కూడా జరిగాయి. ఇప్పటికైనా అధికారులు, నర్సంపేట ఎమ్మెల్యే చొరవ చూపించి మా గ్రామానికి సరైన సీసీరోడ్డు నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈకార్యక్రమంలో నూటెంకి లక్ష్మీ అచ్చమ్మ బోనగిరి మల్లక్క, సుజాత, రాజు, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

దళిత వాడల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

తహసీల్దార్ టి.వెంకటస్వామి

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని ఆయా గ్రామాల్లో ప్రధానంగా దళిత వాడల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని తహసీల్దార్ టి.వెంకటస్వామి సూచించారు. మండలం లోని కల్లెడ లో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని మొదటి సారి ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా దళితవాడలో ప్రధానంగా తాగునీరు, కుక్కల బెడద, కోతుల బెడద, నల్లాల పైపుల లీకేజీ తదితర సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారులు వెంటనే సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని పలు సూచనలు చేశారు. అనంతరం కులవివక్షత, అంటరాని తనం వల్ల కలిగే అనర్థాలు గురించి వారికి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఏఎస్సై రవీందర్‌రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

ప్రముఖులు సేవాగుణం తో ముందుకు రావాలి

నవతెలంగాణ- పర్వతగిరి

ప్రముఖులు తిథులు, నక్షత్రాలు, శుభ కార్యక్రమాల వేడుకల పేరుతో సేవాగుణం తో ముందుకు రావాలని మండల నోడల్ అధికారి జి.లింగారెడ్డి అన్నారు. మండల కేంద్రం లోని స్థానిక జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి, ప్రాథమిక పాఠశాలలో శిక్షా సప్తా లో భాగంగా మంగళవారం తిథి అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల నోడల్ ఆఫీసర్ జి.లింగారెడ్డి పాల్గొని మాట్లాడారు. సమాజంలోని వ్యక్తులు వారి వారి జన్మదినం లాంటి శుభ వేడుకలకు, ముఖ్యమైన రోజులలో పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వేళ పండ్లు, స్వీటు లాంటి పోషక పదార్థాలను అందిస్తే అది పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా తిథి సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు మహంకాళి రామస్వామి తన తల్లి మహంకాళి ఎల్లమ్మ స్మారకార్థం ఉభయ పాఠశాలల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బొట్ల గీత, హైస్కూల్ హెడ్ మాస్టర్ పాక రమేష్ బాబు, పిఎస్ హెడ్మాస్టర్ రమణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

విద్యార్థులు, యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని నల్లబెల్లి ఎస్సై ప్రశాంత్ బాబు అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు కౌన్సిలింగ్, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మద్యం సేవించడం, ధూమపానం చేయడం, గుట్కాలు నమ్మడం లాంటివి చేయకుండా మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి రావాలన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యం ఏర్పరచుకొని లక్ష్య సాధన కోసం శ్రమించాలని, విద్యార్థులకు ఏదైనా సమస్యలు ఏర్పడితే 100కు డయల్ చేసి తెలపాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందలో.. కేంద్ర బృందం పర్యటన..



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల పరిశీలన

నవతెలంగాణ - పర్వతగిరి

గ్రామీణ ప్రాంతాల్లో జరిగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ అభివృద్ధి పథకాలను పరిశీలించి అధ్యయనం చేయుటకు గాను మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం పర్యటన మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ఇల్లంద గ్రామంలో ఎంజీఎన్ఆర్ ఈజీఏ పనులను పర్యటించి సందర్శించారు. ఇందులో ఉపాధి హామీ పని చేపట్టే విధానం, 7 రిజిష్టర్ల నిర్వహణ, జాబ్ కార్డ్ నిర్వహణ, కూలీలతో సమావేశం అయ్యాక క్షేత్ర పర్యటన చేశారు. ఇందులో ఉపాధి పనులు మునగ ప్లాంటేషన్, ఫాంపాండ్స్, ఆయిల్ పామ్, కమ్యూనిటీ ప్లాంటేషన్, నర్సరీ, రైతు వేదిక, వైకుంఠ దామం, వ్యక్తిగత మరుగు దొడ్లు, మ్యాజిక్ సోక్ పిట్స్ తదితర పనులను పరిశీలించారు. తరువాత ఇల్లంద ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి భోజన శాల, ఆట ప్రదేశం పరిశీలించారు. ఆ తరువాత కస్తూరి బా గాంధీ పాఠశాలను సందర్శించారు. తరువాత గ్రామ పంచాయతీ లైబ్రరీ నిర్వహణ పరిశీలించి వివిధ రకాల పుస్తకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసమావేశంలో ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీ ఈఓ ధనలక్ష్మి, ఏపీఓ నాగేశ్వరరావు, ఇంజ నీరింగ్ కన్సల్టెంట్ ఎస్.రాజు, టెక్నికల్ అసిస్టెంట్ ఎం.సంతోష్, పంచాయతీ కార్యదర్శి రామారావు, ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు..

ఎఫ్ఆర్ఓ కోట సత్తయ్య

నవతెలంగాణ -తాడ్వాయి



పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు జీవకోటికి ప్రాణవాయువు అందించే వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తాడ్వాయి టెరిటోరియల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కోట సత్తయ్య అన్నారు. మంగళవారం వన మహోత్సవంలో భాగంగా మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఫారెస్ట్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ ఓ కోట సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణలో వనం మహోత్సవ కార్యక్రమాన్ని యజ్ఞంలా భావించి మొక్కలు నాటి సంరక్షిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, విద్యార్థి దశ నుండే మొక్కలు నాటి, నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం అలవర్చుకోవాలన్నారు. మనిషి ఆరోగ్యంగా మంచి ఆక్సిజన్ స్వీకరించాలంటే ఎన్ని కోట్లు ఖర్చుపెట్టినా స్వచ్ఛమైన ఆక్సిజన్ తీసుకోలేమన్నారు. కాని ఒక చెట్టు ద్వారా ఎంతో స్వచ్ఛమైన ఆక్సిజన్ తీసుకోవచ్చని, పచ్చని చెట్ల వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని, వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ కార్యాలయాల్లో గట్లపైన వీలైన ప్రతి చోట మొక్కలు నాటి, నాటిన ప్రతి మొక్కను, సంరక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ సక్రు నాయక్, ఎఫ్ఎస్ఓ లు లక్ష్మీనర్సు, విద్యాసాగర్, ఎఫ్ బి ఓ లు కుడుముల బక్కయ్య, శ్రీకాంత్, తిరుపతి, బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు అందరి మన్ననలు పొందాలి

నవతెలంగాణ - పర్వతగిరి



ప్రభుత్వ ఉద్యోగులు అందరి మన్ననలు పొందాలని బదిలీ పై వెళ్ళే పశు వైద్య అధికారి డాక్టర్ వి.నరేష్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో గత పది సంవత్సరాల నుండి వెటర్నరీ డాక్టర్ గా పనిచేసిన నరేష్ ఇటీవల మహబూబాబాద్ జిల్లా గంగారంకు బదిలీ కావడంతో మంగళవారం స్థానిక పశువైద్యశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని, ఎక్కడకు వెళ్లినా తమ విధులను బాధ్యతతో నిర్వర్తించాలన్నారు. అనంతరం నూతనంగా బదిలీ పై ఇక్కడికి వచ్చిన మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాజు కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

నారక్క పేట పాఠశాలలో తిథి భోజన్ కార్యక్రమం..

నవతెలంగాణ-నల్లబెల్లి



గ్రామాలలోని పాఠశాలలో గ్రామస్తుల భాగస్వామ్యం పెంపొందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం తలపెట్టిన తిథి భోజనం కార్యక్రమానికి స్పందించి మంగళవారం నారక్కపేట గ్రామానికి చెందిన శ్రీపతి సుమన్ గౌడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అరటిపండ్లు, స్వీట్లు అందించారు. అనంతరం మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలకు పూర్వ విద్యార్థులు, గ్రామంలోని పెద్దలు, మేధావులు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైనాల అశోక్, ఎస్ఎంసి మాజీ చైర్ పర్సన్ కొండూరి రాయసాబ్, మాజీ ఉపసర్పంచ్ రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్.సుధాకర్ రావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



చంద్రుగొండలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ - నెక్కొండ

నెక్కొండ మండలంలోని చంద్రగొండ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం గ్రామ సభను స్థానిక అంబేద్కర్ భవనంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి డిప్యూటీ తాహసిల్దార్ పల్లకొండ రవి హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రశ్నించే హక్కులను సాధించుకోవాలని, హక్కులతో పాటుగా బాధ్యతగా కలిగి ఉండాలని, అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని నిర్మించాలని, అంటరానితనం నిర్మూలనలో భాగస్వాములు కావాలని, సమానత్వం పాటించాలని, కుల వివక్షతకు గురి చేయరాదని, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమలత, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి, హెచ్చర్భుక రాజేంద్రప్రసాద్, సీసీ శారద, జూనియర్ అసిస్టెంట్లు సుధాకర్, రాజేష్, గ్రామ కార్యదర్శి సుమన్, అంగన్వాడి టీచర్లు సుభద్ర, పద్మ ,సిఎ భిక్షపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలంబాట

విద్యుత్‌శాఖ స్టేషన్‌ఘన్‌పూర్ డీఈ హుస్సేన్‌నాయక్




నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరిం చేందుకే విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని విద్యుత్ శాఖ స్టేషన్ ఘన్‌పూర్ డీఈ మాలోతు హుస్సేన్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని కొండాపురం, పెద్దతండా కె గ్రామాలను సందర్శించి విద్యుత్ సమస్యలపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ పనుల మరమ్మతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలతో పాటు వ్యవసాయ పొలాల్లో ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసే గద్దెలను ఎత్తుకు పెంచాలని సూచించారు. కొత్త ఏబీస్విచ్‌ల హెచ్‌డీపు సెట్ లు, విరిగిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయడం ఇలాంటి పనులు పూర్తి చేసేందుకు పొలంబాట కార్యక్రమం దోహదపడుతుందన్నారు.

రైతులు మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని సూచించారు. రైతులు పొలాల్లో ఉన్నప్పుడు విద్యుత్ వినియోగంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఏడి ఈఆర్ బాలగంగాధర తిలక్, విద్యుత్ శాఖ అర్బన్ ఏఈ ఆవిరినేని రణధీర్‌రావు, ఫోర్ మెన్ గుగులోతు ఏరియా నాయక్, లైన్ ఇన్‌స్పెక్టర్ లాకావత్ రామాచారి, లైన్మెన్ శ్యామల కనకయ్య జేఎల్ఎం లావుడియా అనిల్, కట్టర్ సతీష్, రైతులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నడికూడ



నడికూడ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని పరకాల ఆర్డీఓ కార్యాలయంలో బిజెపి నడికూడ మండల అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మండలం ఏర్పడి సుమారు ఐదు సంవత్సరాలు కావస్తున్న మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మేకల రాజవీర్, సింగబోయిన రవీందర్ యాదవ్, ఎరుకల దివాకర్, మారబోయిన శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేయూలో ఇంజనీరింగ్ అధ్యాపకుడు ఉద్యోగ విరమణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



అనుభవజ్ఞులైన ఉద్యోగులు ఉద్యోగ విరమణ తో ప్రస్తుత ఉద్యోగుల బాధ్యతలు పెరుగుతాయి అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఆచార్య ఎస్.వాసుదేవరెడ్డి అధ్యక్షతన మంగళవారం యూనివర్సిటీ ఇంజనీరింగ్ జీ.భవాని ప్రసాద్ ఉద్యోగ విరమణ సమావేశంలో ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగి లో ఉన్న గొప్ప లక్షణాలు, పని సంస్కృతి, వారు అవలంభించిన విధానాలు, విధుల పట్ల వారికి ఉన్న మక్కువ, ఆసక్తిని చూడాలని, నేర్చుకోవాలని, కొనసాగించాలని కోరారు, ఉద్యోగవిరమణ చెందినా ఉద్యోగి తన ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, తన ఆసక్తి ఉన్న రంగం లో సేవలు అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆచార్య వి.రామచంద్రం, ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, పొన్నాల రామయ్య సిబ్బంది పాల్గొన్నారు, భవాని ప్రసాద్ దంపతులను శాలువా, జ్ఞాపిక, బోకే తో సన్మానించారు.


బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిక

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ దళితరత్న ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందే యాకయ్య మంగళవారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని బందావన గార్డెన్ లో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆయన కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో 300 మంది టిఆర్ఎస్ కార్యకర్తలతో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి సారాధ్యంలో పార్టీని మరింత అభివద్ధి చేసేందుకు కషి చేస్తానన్నారు.

లయన్ డాక్టర్ బాబురావు జీవితం ఆదర్శం

నవతెలంగాణ-జనగామ



సామాన్య స్థితి నుండి అసామాన్య స్థాయికి ఎదిగిన లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు జీవితం ఆదర్శం అని 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. బాబురావు 68వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ జిల్లాలో గల 8 రీజియన్ల పరిధిలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాగంగా మంగళవారం జనగామ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. సామాన్యమైన కార్మికుని స్థాయి నుండి స్వయంకృషితో అంచలంచెలుగా ఎదిగి, ఆర్థికంగా సమాజంలోని అవసరార్థులకు సహాయం చేసే దాతృత్వ గుణాన్ని అలవర్చుకున్న బాబురావు జీవితం మనందరికీ ఆదర్శమని ఆయన పునర్ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ కార్యదర్శి సయ్యద్ హబీబ్, జిల్లా నాయకులు, స్థానిక నాయకులు పెద్ది వెంకట నారాయణగౌడ్, శ్రీరామ్ శ్రీనివాసు, కృష్ణ జీవన్ బజాజ్, గంగిశెట్టి ప్రమోద్ కుమార్, బి.నరసింహరెడ్డి, ఎడమ సంజీవ రెడ్డి, ఏ నర్సిరెడ్డి కన్నా శ్రీనివాస్ అల్లాడి ప్రభాకర్ రావు నాగ బండి రవీందర్ శ్యాంసుందర్ డాక్టర్ డి.శివ శంకర్‌రావు వై శ్రీనివాస్ రెడ్డి ఈ భూయాదగిరి బానోతు రవినాయక్ సిద్దులు శివరామకష్ణ, గాదే నర్సింలు మీ వేణుగోపాల్ రెడ్డి, పి. సురేష్, బండ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కేయూలో సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రెనింగ్ (సెల్ట్) అద్వర్యం లో కాకతీయ విశ్వవిద్యాలయ బోధనేతర సిబ్బంది కి 4 వారాల "కెపాసిటీ బిల్డింగ్" ఆగష్టు 1 నుంచి సాయంత్రం 4 గంటలనుంచి 6 గంటల మధ్య శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తునట్టు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, ఇందుకు గాను జూనియర్ అసిస్టెంట్ స్థాయి 23 మంది బోధనేతర సిబ్బంది ని ప్రాధమికంగా ఎంపిక చేసినట్టు అయన తెలిపారు, వీరికి రెండు వారాలు స్పోకెన్ ఇంగ్లీష్, ఇంగ్లీష్ బాషా నైపుణ్యాలపై ఒక వారం కంప్యూటర్ పరిజ్ఞానం ముఖ్యంగా ఎంఎస్ వర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్ మరియొక వారం యూనివర్సిటీ ఆక్ట్, స్టట్యుట్, అకౌంట్స్, ఆఫీస్ ప్రోసిజర్ పై అవగాహనా కల్పిస్తునట్టు ఆయన తెలిపారు, ఈ శిక్షణ కార్యక్రమం స్పోకెన్ ఇంగ్లీష్ పై ఇంగ్లీష్ విభాగం లో సెల్ట్ ద్వార నిర్వహిస్తామని, అనంతర శిక్షణ కంప్యూటర్ నిపుణులచే కంప్యూటర్ విభాగంలోయూనివర్సిటీ నిర్వహణపై సంబంధిత నిపుణులు, అధికారులతో నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతతో అందించాలని ఏబీవీపి విద్యార్థి సంఘ నియోజక వర్గ నాయకులు బూర్ల ఉమేష్ అన్నారు. మంగళవారం విద్యార్థి నాయకులతో కలిసి మోడల్ స్కూల్ సందర్శించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మౌళిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా అన్ని పాఠశాలల్లో కనీస వసతులు కల్పిం చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో భరత్, ప్రణయ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో సమస్యల పరిష్కారానికి చొరవ

నవతెలంగాణ-నయీంనగర్




కాలనీవాసుల సమస్యలను ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు దృష్టి కి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని 56వ డివిజన్ కాంగ్రె స్ పార్టీ అధ్యక్షుడు కొంకా హరిబాబు అన్నాడు. జీడబ్ల్యుఎంసీ 56వ డివిజన్‌లోని పరిమళ కాలనీలో మంగళవారం కొంక హరి బాబు కాలనీలో పర్యటించి వర్షాల వలన కాలనీ వాసులకు ఎదు ర్కొంటు న్న సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలను సంబం ధింత అధికారులకు సమాచారం అందించారు. అంతే కాకుండా సమస్యల తాత్కాలిక పరిష్కారం కొరకు 20 ట్రిప్పుల మొరం పో యించాడు. అలాగే రోడ్లవద్ద మురుగునీరు వెళ్లక ఇబ్బంది పడుతుండగా 6 సి మెంట్ పైపులు తెప్పించి వేయిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బొమ్మినేని సురేందర్ రెడ్డి, సురేష్‌రాయ్, చింతిరెడ్డి రవీందర్ రెడ్డి, కోమాండ్ల సతీష్ రెడ్డి, ధార సత్యనారాయణ, వెంకటయ్య, వట్టే శ్రీకాంత్ రెడ్డి, జంగా రమణారెడ్డి, శ్రీకాంత్, సాదు సోమిరెడ్డి, ఇమ్మడి శ్రీనివాస రెడ్డి, కొత్త రవీందర్ రెడ్డి, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో పోరాటాలు ఆపలేరు







- **సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పిలుపులో భాగంగా చలో హైదరాబాద్ ధర్నాకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది ధర్నాకు వెళ్లే క్రమంలో ముందస్తుగా యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న పరకాల మండల అధ్యక్షులు కోరే సంతోష్ లను పోలీసులు అరెస్టు చేయడాన్ని సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. అరెస్టు చేసిన యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె రామన్నను కోరే సంతోష్ లను బేషరతుగా విడుదల చేయాలి సమ్మె సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కనీస వేతనాలు ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని కోరుతూ హైదరాబాదులో ధర్నా తల పెడితే యూనియన్ నాయకులను అర్ధరాత్రి రెండు గంటలకు అరెస్టు చేసి పరకాల పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని హనుమకొండ సీఐటీయూ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచాలి హక్కుల కోసం పోరాడే కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరి సరిగా లేదు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యం గురించి పదేపదే చెబుతుంది ప్రజాస్వామ్యంలో పోరాడే హక్కు మాట్లాడే హక్కు సమస్యలపై తమ అసంతప్తిని తెలిపే హక్కు ప్రజలకు, కార్మికులకు ఉంటుంది. కార్మికులను నిర్బంధం తోటి అణచాలని చూస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ హెచ్చరించారు.

ఐనవోలు : తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పిలుపులో భాగంగా చలో హైదరాబాద్ కు వెళ్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ఐనవోలు పోలీసులు అరెస్టు చేయడాన్ని సిపిఎం మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. మండల కమిటీ ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం సమ్మె సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కనీస వేతనాలు ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని కోరుతూ హైదరాబాదులో ధర్నాకు వెళ్తున్న గ్రామపంచాయతీ కార్మికులను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచాలి హక్కుల కోసం పోరాడే కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరి సరిగా లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యం గురించి పదేపదే చెబుతుంది. ప్రజాస్వామ్యంలో పోరాడే హక్కు, మాట్లాడే హక్కు సమస్యలపై తమ నిరసన తెలిపే హక్కు ప్రజలకు, కార్మికులకు ఉంటుందని దాన్ని ఈ విధంగా నిర్బంధం తో అణచాలని చూస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందనీ లింగయ్య హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం గ్రామపంచాయతీ వర్కల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

శాయంపేట : అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పెంబర్తి రాజు అన్నారు. జి పి ఉద్యోగుల చలో ముట్టడి కార్యక్రమాన్ని పురస్కరించుకొని పోలీసులు ముందస్తుగా సోమవారం రాత్రి తనను పోలీసులు అరెస్టు చేయడాన్ని రాజు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మంగళవారం శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయం ముందు జీపీ ఉద్యోగులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించి వేతనాలు పెంచి, ప్రభుత్వ గ్రాంట్ నుండి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్టీపర్పస్ వర్కర్లు మారేపల్లి మోహన్, బాసని రమేష్, ధైనంపల్లి మహిపాల్, కుసుంబ రాజు, దైవచిత్తం, సాంబయ్య, సూర్యప్రకాష్, విమల, జయపాల్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలం వడ్డిచర్ల గ్రామానికి చెందిన కొంగరి చిన్న లక్ష్మి అనారోగ్యంతో మతి చెందారు మంగళవారం వారి పార్థివదేహానికి పుల మాల వేసి కాంగ్రెస్ జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి నివాళుర్పించారు. కుటుంబ సభ్యులను పరామ ర్శించి రూ.3వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కోతి రాములు , మాజీ ఉపసర్పంచ్ చిటికుల వెంకటేష్ , సానిక భద్రయ్య , కానుగంటి సందీప్ , జోగు పరశురాములు , పసునూరి ఉపేందర్ , కానుగంటి కిష్టయ్య , సల్ల సత్యం , కొంగరి స్వామి , దూసరి సోమనసయ్య , ఎస్ డి ఉస్మాన్ , కొంగరి యదనార్శయ్య , జోగు యాదగిరి ,కొంగరి నరసింహ , గండి రవి , కదారి సుమంత్ ,చిలుక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం

నూతనంగా ఎన్నికైన జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గణిపాక మహేందర్‌ని మంగళవారం మర్యాద పూర్వకంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్ నెల్లుట్లలో కలిసి శాలువాతో సన్మానించారు. మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నర్సింగ కిరణ్ , దామర నవీన్ ప్రవీణ్ , కుడికల సాయికష్ణ , సీనియర్ నాయకులు ఎస్తపురం ఎల్లయ్య ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ

నవతెలంగాణ-బచ్చన్నపేట

నేషనల్ అచీవ్మెంట్ సర్వేపై ప్రాథమిక స్థాయి పాఠశాలల ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం టిఎస్ఎంఎస్ మండల కేంద్రంలో నిర్వహించడం జరిగిందని ఎంఎన్ఓ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాను ప్రకారం మన రాష్ట్ర విద్యార్థులు దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలవడానికి ఈ శిక్షణను వినియోగించుకొని విద్యార్థులను అందుకు అనుగుణంగా తయారు చేయాలని అన్నారు.రిసోర్స్ పర్సన్లుగా సద్గుణ చారి, శ్యామ్ మోహన్ రాజు, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, లకు శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి వెంకటరెడ్డి, కే చంద్రశేఖర్, జి బాల లక్ష్మణరావు,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుణమాఫీతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



నవతెలంగాణ-బచ్చన్నపేట

ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రైతులకు రెండు లక్షల రుణమాఫీ హామీ మేరకు రెండవ విడతగా రూ.1.50 లక్షల రుణమాఫీకి సంబంధించిన చెక్కును విడుదల చేయడంతో సీఎం రేవంత్ రెడ్డికి కతజ్ఞతలు తెలుపుతూ కొమ్మూరు ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు నూకల బాల్ రెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలోని రైతు వేదికలో సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విశాలాక్షి, ఏవో రత్నాకర్ రెడ్డి, ఏఈఓ రాజు, అలాగే లక్ష యాభై వేల రూపాయలు రుణవిముక్తులైన రైతులు, జంగిటి విద్యానాథ్, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకటాచారి, గంగం బుచ్చిరెడ్డి, మాసాపేట రవీందర్ రెడ్డి, కిసాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ జంగిటి నరేష్, గుర్రపు బాలరాజు, దిడ్డిగ రమేష్, కోడూరు మహాత్మాచారి, గోలి బుచ్చిరాజు, మట్టి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాల్ని ఆపలేరు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అక్రమ అరెస్టులతో ఉద్యమాల్ని ఆపలేరని గ్రామ పంచాయితీ కార్మికులు అన్నారు. తమ న్యాయమైన సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా పంచాయితీ కార్మికులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. తమ సమస్యలను పరిష్కరించకుండా కొత్తగా గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు పెండింగ్ వేతనాలను చెల్లించి, ప్రతీ నెల రూ.26 వేలు అందించాలన్నారు. బిల్ కలెక్టర్లు, కారోబార్లు, కంప్యూటర్ ఆపరేటర్లను పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో మరింత పోరాడతామని అన్నారు. అరెస్టయిన వారిలో చిల్పూర్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రతన్ సింగ్, గుర్రం లాజర్, బోసు రాజేంద్ర ప్రసాద్, కుంభం రాజు, పార్నంది శ్రీను, నలిమెల కుమారస్వామి, వెంకన్న, తదితరులు ఉన్నారు.

ముదిరాజులను బీసీ-ఏ లోకి మార్చాలి



నవతెలంగాణ-పాలకుర్తి

ముదిరాజులను బిసి-డి నుండి బిసి ఏ లోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇన్చార్జి చిక్కుడు రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముదిరాజుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అభయహస్తం హామీలు ముదిరాజులను బిసి డి నుండి బిసి ఏలోకి మారుస్తామని పొందుపరిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల కార్యదర్శి మామిండ్ల లక్ష్మణ్, బాలబోయిన నరేష్, కాశబోయిన సాయి, బొమ్మెర, చెన్నూరు, వల్మిడి సొసైటీ అధ్యక్షులు యన్. కొమురయ్య, పిట్టల శ్రీనివాస్, ఎం.కుమార్ ముదిరాజులు పాల్గొన్నారు.

సోమశేఖర్ కుటుంబానికి అండగా ఫర్టిలైజర్ రాష్ట్ర, జిల్లా అసోసియేషన్‌లు

'నవతెలంగాణ' కథనానికి స్పందన



నవతెలంగాణ-పాలకుర్తి

ఆర్థిక ఇబ్బందులతో ఫెర్టిలైజర్ షాపు యజమాని సలేంద్ర సోమశేఖర్ మతి చెందడంతో మతుని కుటుంబానికి అండగా నిలుస్తామని ఫెర్టిలైజర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గౌరీశెట్టి మునీందర్ అన్నారు. ఫెర్టిలైజర్ షాపు డీలర్ సలేంద్ర సోమశేఖర్ ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందడంతో మంగళవారం సోమశేఖర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈనెల 27న వ్యాపారి ఆత్మహత్యకు కంపెనీల ఒత్తిడే కారణమా అనే శీర్షికన 'నవతెలంగాణ'లో ప్రచురితమైన కథనాన్ని రాష్ట్ర, జిల్లా అసోసియేషన్లు స్పందించాయి. మృతుని కుటుంబానికి రాష్ట్ర అసోసియేషన్ రూ31వేలు, జిల్లా అసోసియేషన్ రూ.21వేలు ఆర్థిక సహాయాన్ని అందించాయి. రైతులకు నాణ్యమైన ఫెర్టిలైజర్ ను, క్రిమిసంహారక పురుగుల మందులను అందించేందుకు డీలర్లు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. సోమశేఖర్ మృతి ఫర్టిలైజర్ అసోసియేషన్‌కు తీరనిలోటన్నారు. డీలర్లపై కంపెనీలు వత్తిళ్లు పెంచరాదని సూచించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న డీలర్లు ఆత్మహత్యలకు పాల్పడరాదని కోరారు.ఈ కార్యాక్రమంలో జనగామ జిల్లా అద్యక్షులు పజ్జూరి గోపయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బజ్జూరి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు సదానందం, భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు నాళ్ల సోముసుందర్,మండల అద్యక్షులు అడ్డూరి భూపాలరావు, జిల్లా ఉపాధ్యక్షులు రాపాక సత్యనారాయణ తదితర డీలర్లు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్లు సీజ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పట్టణంలో వివిధ హోటళ్లలో నిర్వహించిన తనిఖీల్లో గృహ అవసరాల కోసం ఉపయోగించే 12గ్యాస్ సిలిండర్‌లను సీజ్ చేసినట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజా రాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీజ్ చేసిన సిలిండర్లను శ్రీ వీరభద్ర గ్యాస్ ఏజెన్సీ కి భద్రత కోసం అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో పౌరసరఫరాల శాఖ డీటీలు ఈ.శ్రీనివాస్, జి.దేవాలు పాల్గొన్నారు.

భాస్కర్ కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట మండలంలోని తేట్టకుంట తండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త భూక్య భాస్కర్ 32 కరెంట్ షాక్ తో మరణించిన విషయం తెలుసుకున్న డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గంగం నర్సింహ రెడ్డి, వారి కుటుంబాన్ని ఓదార్చి పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, జనగామ జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బానోత్ బాల్సింగ్ నాయక్, కాల్వ అశోక్, వాళ్లబోజు శ్రీనివాస్, తీగుల భూపతి రెడ్డి, ఇరిగి మహేందర్,కాశెట్టి బాలు,తేజవత్ మోహన్,భూక్యా పవన్,వేణుమాధవ్, వల్లాల లక్ష్మయ్య, పండుగ అంజయ్య, హునియ, పినియా, రాజు, కుమ్మరి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

తపాలా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-లింగాలగణపురం

తపాలా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివద్ధి సాధించాలని ఏ ఎస్ పి అసిస్టెంట్ సూపరెంట్ ఆఫ్ పోస్టల్ డిపార్ట్మెంట్ మదన్ మోహన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తపాల శాఖ వారు డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా తపాలా పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సుకన్య సమద్ధి యోజన పథకం గురించి వివరించారు పోస్ట్ ఆఫీస్ లలో పొదుపు అకౌంట్స్ ఇన్సూరెన్స్ బీమా తపాలా తదితర లాభాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పోస్టల్ సిబ్బంది నీలం సత్యనారాయణ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి ఆటో డ్రైవర్‌కు ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఆటోడ్రైవర్ల సోషల్ సర్వీస్ లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన హసన్‌పర్తి ఆటో డ్రైవర్ మేకల ప్రభాకర్‌కు ఎంఎఫ్ఎఫ్ స్వచ్ఛం ద సంస్థ ఉత్తమ ఆటోడ్రైవర్ అవార్డును ప్రధానం చేసింది. హనుమకొండలో ఎంఎఫ్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర సద స్సులో ఈ అవార్డును ఏసీపీ రవీందర్ చేతుల మీదుగా ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు. తనకు అవార్డు ప్రధానం చేయడం సంతోషంగా ఉందని ఆటో డ్రైవర్ ప్రభాకర్ తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండల కేంద్రానికి చెందిన ముత్యాల రాజేందర్ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి మేకల వంశ వేదిక అధ్యక్షుడు మేకల యుగందర్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేకల వంశ వేధిక ప్రతినిదులతో కలిసి మృతుని కుటుంబానికి రూ. 10వేల నగదును మృతుని కుటుంబానికి అందజేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబాన్ని కలిసి పరామర్శించిన వారిలో మేకలవంశవేదిక ప్రధాన కార్యదర్శి హరిశంకర్, సహాయ ప్రధాన కార్యదర్శి రాజేందర్, కార్యదర్శి సిద్దార్థ, తిరుపతి, సురేష్ తదితరులున్నారు.

శాకాంబరిగా బాలాజీ నగర్ రేణుక ఎల్లమ్మ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



స్థానిక బాలాజీ నగర్ లోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారిని శాకంబరీగా అలంకరణ చేశారు. వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అలంకరించిన అమ్మవారికి కాలనీలోని మహిళలు, భక్తులు బోనాలతో ర్యాలీగా ఆలయానికి వచ్చి ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేధ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షుడు దూడల రమేష్, సురేందర్, మెరుగు సుజాత, సరోజన, కల్పన, జ్యోతి, మంజుల, లక్ష్మీ, విజయ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బంది అరెస్టు

నవతెలంగాణ-బచ్చన్నపేట

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఛలో హైదరాబాద్ తరలివెళ్తున్న పంచాయతీ సిబ్బందిని పోలీసులు ముందస్తుఅరెస్టు చేశారు. ఎస్సై కంకుల సతీష్ ఆధ్వర్యంలో సిబ్బందిని ధర్నాకు వెళ్లకుండా పడుకున్నారు. అరెస్టుఅయిన వారిలో కారో బార్లు కాళ్ల ప్రభాకర్ ,కొండ లలిత, బేకులపల్లి రాజు సిబ్బంది మహేందర్‌తో పాటు మరికొందరిని అరెస్టు చేశారు.